AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 242 | మంగళవారం 7, మే 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00



BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

# తెలంగాణ రైతులకు భారీ గుడ్ న్యూస్..

హైదరాబాద్,అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ప్రభుత్వం రైతులకు భారీ గుడ్ న్యూస్ చెప్పింది. పంట పెట్టుబడి సాయం కింద రైతులకు అందించే రైతు భరోసా (రైతు బంధు) నిధులను వ్యవసాయ శాఖ సోమవారం విడుదల చేసింది. ఇప్పటి వరకు ఐదు ఎకరాలలోపు వారికి నిధులు విడుదల చేసిన సర్కార్.. సోమవారం ఐదు ఎకరాలు పై బడిన రైతులకు ఫండ్స్ రిలీజ్ చేసింది. ఈ మేరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను వ్యవసాయ శాఖ జమ చేసింది. రైతు భరోసా కోసం ప్రభుత్వం దాదాపు రూ.2000 కోట్ల నిధులను విడుదల చేసినట్లు సమాచారం.

కాగా, ఎన్నికల వేళ రైతు భరోసా స్టేట్ పాలిటిక్స్‌లో హాట్ టాపిక్‌గా మారిన విషయం తెలిసిందే. అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు ఎకరానికి రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పిన కాంగ్రెస్..



ఇంతవరకు పూర్తిగా మేం ఇచ్చిన రూ. 10 వేలు కూడా ఇవ్వలేదని ప్రభుత్వంపై బీఆర్ఎస్ విమర్శలు గుప్పిస్తోంది. కేసీఆర్ ఉంటే టంగ్ టంగ్‌ను వెంటనే నిధులు విడుదల అయ్యేవని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రైతు బంధు ఆగిపోయిందని ఎన్నికల వేళ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేస్తోంది. ఈ క్రమంలోనే అలర్ట్ అయిన సీఎం రేవంత్, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌కు ధీటుగా కౌంటర్ ఇచ్చారు. మే 9లోపు రైతు బంధు నిధులు విడుదల చేస్తామని సీఎం రేవంత్ పలుమార్లు ప్రకటించారు. సీఎం అనౌన్స్ చేసిన కొన్ని రోజుల్లోనే రైతు బంధు నిధులు విడుదల కావడం గమనార్హం.





# ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు అడ్రస్ వుండదు

- ఈ ఎన్నికలలో ఒక్క సీటైనా గెలుస్తారా
- కెసిఆర్‌ను నిలదీసిన ఉప ముఖ్యమంత్రి భట్టి

వార్త 2లో

ఖమ్మం ఎంపిగా బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న నామా నాగేశ్వర రావు ఏ పార్టీ నుంచి మంత్రి అవుతారు? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఒక్క సీట్ కూడా గెలవని బీఆర్ఎస్ నుంచి నామా ఎలా మంత్రి అవుతారని కెసిఆర్ ను నిలదీశారు.. ఖమ్మంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో అడ్రస్ వుండదన్నారు.



వార్త 2లో

# బీజేపీ పాలనలో అచ్ఛేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చింది..

## మోదీపై కేసీఆర్ ఫైర్

కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ పాలనలో అచ్ఛేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చిందని కేసీఆర్ విమర్శించారు.

# అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లు ఎత్తేస్తాం..

- కాంగ్రెస్, బీఆర్ఎస్‌లది ముస్లిం ఎజెండా
- బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అధికారంలోకి రాగానే ముస్లిం రిజర్వేషన్లను ఎత్తివేసామని బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా ప్రకటించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సోమవారం బీజేపీ ఎంపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార బహిరంగ సభలో పాల్గొన్న నడ్డా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో దేశం అధోగతి పాలైందని దుయ్యబట్టారు. పదేళ్ల మోడీ పాలనలో దేశం అన్ని రంగాల్లో పురోగతి సాధించిందని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ముస్లిం ఎజెండాతో ముందుకు సాగుతున్నారన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్‌ను తిరుగులేని ఐదవ శక్తిగా నిలిపిన ఘనత బీజేపీ నేతృత్వంలోని మోడీ సర్కారుదేనన్నారు. మరోమారు బీజేపీ అధికారంలోకి వస్తే ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం చేసి ప్రపంచంలో భారత్‌ను ఆర్థిక రంగంలో మూడో స్థానంలో నిలుపుతామన్నారు. ప్రజలు అభివృద్ధిని కాంక్షించి, ప్రజా సంక్షేమం కోసం పని చేసే మోడీని ప్రధానిగా మళ్లీ ఎన్నుకునేందుకు బీజేపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.





వార్త 2లో

# కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు పోటీ బీజేపీతోనే.. కాంగ్రెస్‌తో కాదు : కేటీఆర్



వార్త 2లో

# ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరించిన కోర్టు

# దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి

## ఏపీ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలి.. మోడీ

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ 'గోదావరి మాతకు ప్రణామాలు.. ఈ నేల మీదే ఆదికవి నన్నయ్య తొలి కావ్యం రాశారు.



వార్త 2లో



వార్త 2లో

# రోజు రోజుకి బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతున్నది : మల్లారెడ్డి

# ఎన్నికల తర్వాత బీఆర్ఎస్‌కు అడ్రస్ వుండదు

## ఈ ఎన్నికలలో ఒక్క సీటైనా గెలుస్తారా

## కెసిఆర్‌ను నిలదీసిన ఉప ముఖ్యమంత్రి భట్టి

**ఖమ్మం, అక్షిత ప్రతినిధి :**

ఖమ్మం ఎంపిగా బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న నామా నాగేశ్వర రావు ఏ పార్టీ నుంచి మంత్రి అవుతారు? అని ప్రశ్నించారు. తెలంగాణలో ఒక్క సీట్ కూడా గెలవని బీఆర్ఎస్ నుంచి నామా ఎలా మంత్రి అవుతారని కెసిఆర్ ను నిలదీశారు.. ఖమ్మంలో ఆయన నేడు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో అడ్రస్ వుండదన్నారు. కార్ షెడ్ నుంచి ఇక బయటకు రాదన్నారు. కాంగ్రెస్ గతంలో ఎలా సేవ చేసింది భవిష్యత్ లో కూడా అలా సేవ చేస్తామన్నారు భట్టి. 1400 కోట్ల తో పూర్తి కావల్సిన ప్రాజెక్టు లను వేల కోట్లు వెచ్చించి ఒక్క చుక్క నీరు రాకుండా చేసిన చరిత్ర కేసీఆర్ ది అన్నారు. తాము మాత్రం కృష్ణా జలాలతో పాటు గోదావరి జలాలు కూడా అందిస్తామన్నారు. ధనిక రాష్ట్రంను మీ చేతిలో పెడితే ఒక్క నెల కూడా మొదటి నెల జీతం ఇవ్వలేని ప్రభుత్వం మీదని కేసీఆర్ చేసిన విమర్శలు స్పందిస్తూ, తాము అధికారం లోకి వచ్చిన దగ్గర నుంచి అందరికీ జీతాలు ఇస్తున్నామన్నారు. కాకి అరిచినట్లు గా రైతు బందు ఇవ్వలేదు అని అంటున్నారని తెలిపారు. సోయి వుండి మాట్లాడుతున్నారా? అని ప్రశ్నించారు. ఇప్పటికే 65 లక్షల మందికి రైతు బందు వేశామని, మిగిలిన వారికి వేస్తున్నామన్నారు. అబద్దాల పునాదుల మీద బ్రతికిన బీఆర్ఎస్ అధికార పార్టీ మీద బురద చల్లడం కేసీఆర్ లక్ష్యం అన్నారు. బాష మార్చుకో కేసీఆర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిగ్గులేకుండా మాజీ ముఖ్యమంత్రి హొదా లో ఏమిటా మాటలు అన్నారు. దద్దమ్మలు, సన్నాసులు అంటే చూస్తూ ఊరుకోమన్నారు. కెసిఆర్ చేసిన దోపిడీ సొమ్ము తోటే తాము గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. కోడ్ పూర్తి కాగానే ఇందిరమ్మ ఇళ్ల కు శంఖుస్థాపనలు చేస్తామన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు బెయిల్ నిరాకరించిన కోర్టు

**ఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఇచ్చేందుకు రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. కవిత దాఖలు చేసిన పిటిషన్లపై బెయిల్‌ను నిరాకరిండంతో పాటు పిటిషన్లను తిరస్కరిస్తూ కోర్టు న్యాయమూర్తి కావేరి భవేజా తుది తీర్పును వెల్లడించారు. ఈడీ, సీబీఐ కేసుల్లో పిటిషన్ దాఖలు చేయగా వాటిని తిరస్కరించింది. ప్రస్తుతం జ్యుడీషియల్ కస్టడీలో తిహార్ జైలులో ఉన్న విషయం తెలిసిందే. అయితే, స్టార్ క్యాంపెయినర్‌గా ప్రచారంలో పాల్గొనాల్సి ఉందని కవిత తరఫున న్యాయవాదులు వాదనలు వినిపించారు. మహిళగా పీఎంఎల్ఏ సెక్షన్ 45 ప్రకార్ బెయిల్‌కు అర్హత ఉందని తెలిపారు. ఆధారాలు లేకుండానే అరెస్టు చేశారని, అరెస్టు సరైన కారణాలు లేవని న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అయితే, సీబీఐ, ఈడీ కవితకు బెయిల్ ఇవ్వొద్దని.. దర్యాప్తును ప్రభావితం చేస్తారని వాదనలు వినిపించా యి. ఈ క్రమంలో ఇరువర్గాల వాదనలు విన్న కోర్టు బెయిల్‌ను తిరస్కరిస్తూ పిటిషన్లను కోర్టు తిరస్కరించింది. మద్యం పాలసీ కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్టు చేసింది. ప్రస్తుతం ఆమె జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు.

## రోజు రోజుకి బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతున్నది : మల్లారెడ్డి

**హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :**

రోజు రోజుకి బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతుంది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. లేటెస్ట్ సర్వే రిపోర్టు ప్రకారం బీఆర్ఎస్ పార్టీకి మల్కాజ్‌గిరి పార్ల మెంట్ 38 శాతం, క్యాంటన్మెంట్‌లో 42 శాతం, బీజేపీ 28, కాంగ్రెస్ పార్టీకి 27 శాతమే గెలుపు అవకాశాలు ఉన్నాయన్నారు. స్థానిక అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును ఎవరు అడ్డుకోలేరని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో హైదరాబాద్ నగరం ఎంతో అభివృద్ధి చెందిందని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే లక్ష్మారెడ్డిని గెలిపిస్తాయన్నారు.

## రేవంత్ లక్కీ డిప్ ముఖ్యమంత్రి... డి కె అరుణ

**హైదరాబాద్ ,అక్షిత ప్రతినిధి :**

లక్కీ డిప్ లో రేవంత్ రెడ్డికి సీఎం పదవి తగిలిందని మహబూబ్ నగర్ అభ్యర్థి డీకే అరుణ మండిపడ్డారు. లక్కీ డిప్ లో రేవంత్ రెడ్డికి సీఎం పదవి తగిలిందన్నారు. అధికారం, అహంకారంతో విర్రవిగితే కేసిఆర్ కుటుంబానికి చెప్పినట్లుగా మీకు కూడా ప్రజలే తగిన బుద్ధి చెప్తారన్నారు. మహబూబ్ నగర్ లో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, బూతు మాటలు మాట్లాడే ముఖ్యమంత్రి ఉన్నడంటే సిగ్గు అవుతోందన్నారు. దశాబ్దాల పాటు జిల్లా అభివృద్ధి కోసం పనిచేసిన కుటుంబం మాదని తెలిపారు. మోదీని తిట్టడం అంటే ఆకాశం మీద ఉమ్మేసినట్టే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవో 46 తో పాలమూరు జిల్లా యువత ఉద్యోగాలు నష్టపోతున్నార న్నారు. తక్షణమే జీవో 46 రద్దు చేసి గ్రామీణ ప్రాంత యువతకు న్యాయం చేయాలన్నారు. అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ వేసి ఖాళీలు పూర్తిగా భర్తీ చేస్తాం అన్నారు. 40వేల టీచర్ పోస్టుల భర్తీ ఏమైంది? అని ప్రశ్నించారు. ఆఫ్ లైన్ లో పరీక్ష నిర్వహిస్తామని చెప్పి మళ్ళీ ఆన్లైన్ లో నిర్వహిస్తున్నారని తెలిపారు. పరీక్ష ఫీజు పెంచి ఉద్యోగార్థులపై భారం వేస్తున్నారని తెలిపారు. ఏం చేస్తామో చెప్పకుండా వ్యక్తిగతంగా మహిళా అని చూడకుండా తనను ధూషిస్తున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను అవమానిస్తుంటే తమరి విలువ పెరగకపోగా మరింత దిగజారుతోందని రేవంత్ కు హితకు పలికారు.. అరుణమ్మ కల్తీ రక్తం అని ఇష్టం వచ్చినట్లు రేవంత్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీ సోనియా గాంధీ ఇదే నేర్పిస్తున్నారా ? అని ప్రశ్నించారు.



# కరీంనగర్‌లో బీఆర్ఎస్‌కు పోటీ బీజేపీతోనే.. కాంగ్రెస్‌తో కాదు : కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల, అక్షిత ప్రతినిధి :**

కరీంనగర్‌లో మనకు కాంగ్రెస్‌తో పోటీ లేదు.. బీజేపీతోనే ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. చిన్నచిన్న మనస్పర్థలు పక్కనపెట్టి పని చేస్తే వినోద్ కుమార్ భారీ మెజార్టీతో గెలుస్తారు.. మళ్లీ కేసీఆర్ రాష్ట్ర రాజకీయాలను శాసిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని తంగళ్లపల్లిలో జరిగిన కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. మోడీ 2014 లో ఎన్నో హామీలు ఇచ్చి గద్దెనెక్కిండు. అదే ఏడాది బీఆర్ఎస్ కూడా అధికారంలోకి వచ్చింది. ఈ పదేళ్లలో ఏం పనులు చేసినవ్ అని అడిగితే సాయంత్రం దాకా లెక్క చెబుతా. రైతులు, నేతన్నలు, వృద్ధులకు చేసిన మంచి పనులు%ౌ%అభివృద్ధి పనులు ఎన్నో చేసినం అని చెబుతా. మరి బీజేపోళ్లకు ఎందుకు ఓటు వేయాలో ఒక్క కారణం చెప్పు బండి సంజయ్. ఒక్క పైసా పని చేయకుండా మేము గుడి కట్టినం అంటారు. గుడి కట్టుడు ఒక్కటే ఓటు వేసేందుకు కారణమైతే కేసీఆర్ కట్టలేదా యాదాద్రి. దేవున్ని అడ్డం పెట్టుకొని రాజకీయాలు చేస్తున్నామా? కేసీఆర్ కాళేశ్వరం లాంటి ఆధునిక దేవాలయం కట్టిండు. రిజర్వాయర్లు, చెరువులు, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తి చేసిండు. వాటికి కూడా మల్లన్న సాగర్, రంగనాయక సాగర్, రాజరాజేశ్వర సాగర్, కొండ పోచమ్మ సాగర్ అని దేవుళ్ల పేరు పెట్టిండు. మిడ్ మానేరులో సముద్రాన్ని తెచ్చినట్టు నీళ్లతో నింపిండు. మరి దేవుళ్లకు ఇంత సేవ చేసిన కేసీఆర్‌కు ఓటు వేయాల్నా? వద్దా? అనేది ఆలోచించుకోవాలని కేటీఆర్ సూచించారు.

### మోడీ చేసిన అతి పెద్ద మోసం.. ధరలు పెంచటం..

రైతుల ఆదాయం డబుల్, ప్రతి ఇంటికి నల్లా, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, బుల్లెట్ ట్రైన్, రూ. 15 లక్షలు అన్నాడు మోడీ. ఒక్కటన్నా అయ్యిందా? అదే కేసీఆర్ సిరిసిల్ల, కరీంనగర్ పరిధిలో ఎన్నో పనులు చేసిండు. మరి ఏమీ చేయని మోడీకి ఓటు వేద్దామా? చిన్న చిన్న కారణాలతో కేసీఆర్‌కు ఓటు వేయకుండా ఉందామా? మోడీ ఈ దేశానికి చేసిన అతి పెద్ద మోసం మొత్తం ధరలు పెంచటం. మోడీ ప్రధాని అయినప్పటికి ఇప్పటికీ క్రూడ్ ఆయిల్ ధర 16 డాలర్లు తగ్గింది. మరి క్రూడ్ ఆయిల్ ధర తగ్గిన తర్వాత కూడా పెట్రోల్, డిజీల్ ధరలు ఎందుకు పెరిగినయ్. ప్రజల ముక్కు పిండి రాష్ట్రాలకు వాటా దక్కకుండా సెస్ వేసి రూ. 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. 34 శాతం పన్ను అదనంగా వేసి మన దగ్గర నుంచి 30 లక్షల కోట్లు వసూలు చేసిండు. ఏం చేసినవయ్యా ఆ పైసలు అంటే జాతీయ రహదారులు కట్టినా అంటాడు. మరి టోల్ ఎందుకు వసూల్ చేసినవంటే చెప్పడు. రూ. 30 లక్షల కోట్ల నుంచి అదానీ, అంబానీ లాంటి పారిశ్రామిక వేత్తలకు రూ. పద్నాలుగున్నర లక్షల కోట్లు రుణమాఫీ చేసిండు. నేను చెప్పింది తప్పని బండి సంజయ్ నిరూపిస్తే నా రాజీనామా ఆయన చేతిలో పెడతా అని కేటీఆర్ సవాల్ విసిరారు.

# దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి

## ఏపీ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలి.. మోడీ

**రాజమహేంద్రవరం,అక్షిత ప్రతినిధి :**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చెందాలంటే డబుల్ ఇంజిన్ సర్కారు ఉండాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రధాని మోడీ మాట్లాడుతూ 'గోదావరి మాతకు ప్రణామాలు.. ఈ నేల మీదే ఆదికవి నన్నయ్య తొలి కావ్యం రాశారు. ఇక్కడి నుంచే ఇప్పుడు కొత్త చరిత్ర లిఖించబోతున్నాం' అంటూ మోదీ తెలుగులో తన ప్రసంగం ప్రారంభించారు. దేశంలో, రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు."వైకాపా ప్రభుత్వం అవినీతిని జెట్ స్పీడ్‌తో పరిగెత్తించింది. అభివృద్ధి సున్నా.. అవినీతి వందశాతం. ఈ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీని పూర్తిగా తిరస్కరిస్తారు. రాష్ట్రమైనా, దేశమైనా అభివృద్ధి చెందాలంటే ఎన్డీయే ప్రభుత్వం ఉండాలి. వైకాపా సర్కారు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఈ రాష్ట్రం ప్రతిభావంతులైన యువతకు నెలవు. టెక్నాలజీలో ఏపీ యువత శక్తిని ప్రపంచం గుర్తించింది. దేశం వేగంగా అభివృద్ధి చెందుతున్న తరుణంలో రాష్ట్రం కూడా అంతే స్పీడ్‌తో అభివృద్ధి చెందాలి. కానీ, కేంద్ర ప్రాజెక్టుల అమలును రాష్ట్ర ప్రభుత్వం జాప్యం చేసింది. డబుల్ ఇంజిన్ సర్కారు ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి సాధ్యం. కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు పూర్తి అప్రమత్తంగా ఉండాలి. పదేళ్ల క్రితం దేశాన్ని కాంగ్రెస్ పార్టీ అధోగతి పాలు చేసింది. ఈడీ.. ఈడీ.. అంటూ ఇండియా కూటమి గగ్గోలు పెడుతోంది. కాంగ్రెస్ నేతల వద్ద గుట్టల కొద్దీ డబ్బు బయట పడుతోంది. ఆ పార్టీ నేతల డబ్బును మెషీన్లు కూడా లెక్కపెట్టలేకపోతున్నాయి"

**మూడు రాజధానుల పేరిట ఏపీని లూటీ చేశారు..**

"మూడు రాజధానులు చేస్తామన్నారు.. చేయలేదు కానీ, మూడు రాజధానుల పేరిట ఏపీని లూటీ చేశారు. ఏపీలో మద్యం నిషేధిస్తామని అధికారంలోకి వచ్చిన వైకాపా.. గద్దె నెక్కిన తర్వాత మద్యం సిండికేట్‌గా తయారైంది. వైకాపా ప్రభుత్వానికి అవినీతి నిర్వహణ తప్ప.. రాష్ట్ర ఆర్థిక నియంత్రణ తెలియదు. రాష్ట్ర ఖజానాను వైకాపా ఖాళీ చేసింది. పోలవరం కోసం కేంద్రం రూ.15వేల కోట్లు ఇచ్చింది. కానీ, ఆ ప్రాజెక్టును ఈ ప్రభుత్వం పూర్తిగా నిలిపివేసింది. రాజధానికి కేంద్రం రూ.15వేల కోట్లు ఇవ్వాలనుకుంది. కానీ, కేంద్రం నిధులను రాష్ట్ర ప్రభుత్వం అందుకోలేక పోయింది. ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక చరిత్ర ఉన్న భూమి. రాముడి చరిత్రను సినిమాల ద్వారా ఎన్టీఆర్ ఇంటింటికీ తీసుకెళ్లారు. అయోధ్య రాముడి ప్రాణప్రతిష్ఠను కాంగ్రెస్ బహిష్కరించింది. ఆ కార్యక్రమానికి వచ్చిన ఒక నేతను కాంగ్రెస్ బహిష్కరించింది. దిల్లీ- ముంబయి కారిడార్ మాదిరి విశాఖ-చెన్నై కారిడార్ నిర్మాణం చేపడతాం. చెన్నై-కోల్‌కతా హైవే, రాజమహేంద్రవరం విమానాశ్రయం ఈ ప్రాంత ముఖచిత్రాన్ని మారుస్తాయి. ఏపీకి మోదీ గ్యారంటీ, చంద్రబాబు నేతృత్వం, పవన్ విశ్వాసం ఉన్నాయి. కూటమి అభ్యర్థులందరినీ భారీ మెజారిటీతో గెలిపించాలి. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం కూటమికి ఓటేయండి " అని మోదీ విజ్ఞప్తి చేశారు.

# అబిడ్స్‌లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌ను పరిశీలించిన వికాస్ రాజ్

హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలకు అధికారులు ఏర్పాట్లు ము మ్మురం చేస్తున్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సరళిని సోమవారం అబిడ్స్‌లోని ఆల్ సెయింట్ హైస్కూల్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ పరిశీలించారు. పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్ల రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఓటింగ్ సరళి వివరాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా, ప్రశాంతగా జరిగేలా చూడాలని, ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తూ ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఏవైనా సందేహాలుంటే ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు.

# బీజేపీ పాలనలో అచ్చేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చింది..

## మోదీపై కేసీఆర్ ఫైర్

**నిజామాబాద్,అక్షిత ప్రతినిధి :**



కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. నరేంద్ర మోదీ పాలనలో అచ్చేదిన్ కాదు.. చచ్చేదిన్ వచ్చిందని కేసీఆర్ విమర్శించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. నిజామాబాద్‌లో పోయినసారి బీజేపీ ఎంపీని గెలిపించారు. ఏమన్న లాభం జరిగిందా..? ఏకాణా పని కూడా కాలేదు కదా..? నేను సీఎం అయినప్పుడు మోదీ ప్రధాని అయ్యారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యే ముందు ప్రధాని అయిన తర్వాత ఒక వంద యాభై నినాదాలు చెప్పారు. ఒక్కటన్న నిజమైందా..? సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అయిందా..? కాలేదు కానీ దేశ్ కా సత్య నాశ్ అయింది. మేకిన్ ఇండియాలో, డిజిటల్ ఇండియాలో ఏమైనా వవచ్చిందా..? బేటీ బచావో బేటీ పడావో అన్నారు. కానీ దేశంలో మహిళల మీద అత్యాచారాలే. బాలికలకు రక్షణకు లేకుండా పోయింది. అచ్చేదిన్ వచ్చిందా..? రాలేదు కానీ సచ్చేదిన్ వచ్చింది. పెట్రోల్, డిజీల్ ధరలు పెరిగాయి. రైతుల ఆదాయం రెట్టింపు చేస్తా అన్నాడు. కానీ రెట్టింపు కాలేదు. వికసిత్ భారత్ అయిందా..? జన్ ధన్ యోజన్ వల్ల ఏమన్నా లాభం అయిందా..? మీకు నిజామాబాద్ వాళ్లకు పైసలు వచ్చాయని తెలిసింది. నిజమేనా..? నేను ప్రధాని అయితే ఇంటికి 15 లక్షలు ఇస్తా అని మోదీ అన్నాడు. నిజామాబాద్‌లో బీజేపీ ఎంపీ ఉన్నందుకు 30 లక్షలు, 15 లక్షలు వచ్చాయా..? పదిహేను లేదు పాస్ లేదు అంత వట్టిదే గ్యాస్ అని కేసీఆర్ మండిపడ్డారు.

### కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది

మోదీ గోదావరిని తీసుకుపోయి తమిళనాడుకు ఇస్తా అంటున్నాడు. యుద్ధం చేద్దామా..? మన గోదావరి మనకే ఉండాలి. ఆ నది మీద నీళ్ల హక్కు మనకు ఉండాలి. ఆ హక్కు కావాలంటే నిజామాబాద్ పులి బిడ్డ బాజిరెడ్డి గెలవాలి. ఈ గ్యాస్ గాళ్లు గెలిస్తే.. ఉన్న గోదావరి ఊసిపోతది. గులాబీ జెండా ఎత్తిన నాడు నా వెంట నిజామాబాద్ జిల్లా ప్రజలు ఉండి జడ్పీ స్థానాన్ని గెలిపించారు. కేసీఆర్ చనిపోయే వరకు నా గుండెలోల్లో నిజామాబాద్ ఉంటది. ఉద్యమాన్ని ఆకాశానికి ఎత్తింది కూడా ఈ గడ్డనే. నేను మీ బిడ్డగా చెప్తున్నా.. బీజేపీ ఎంపీలు గెలిస్తే మోదీ దగ్గర చేతుల కట్టుకుంటారు. మన హక్కుల కోసం నోరు మెదపరు అని కేసీఆర్ దుయ్యబట్టారు.

### వరద కాల్వను నాశనం చేశారు

ప్రతి జిల్లాకు నవోదయ ఇవ్వాలని 150 ఉత్తరాలు రాస్తే ఒక్క నవదోయ కూడా ఇవ్వలేదు. ఒక్క పాఠశాల ఇవ్వని మోదీకి ఎందుకు ఓటు వేయాలి. మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ ఇవ్వని మోదీకి ఎందుకు ఓటేయాలి. బీజేపీ వాళ్లు గెలిస్తే ఏం రాదు.. ఒకసారి ఆలోచించాలి. నిజామాబాద్ జిల్లా ఒకప్పుడు బంగారం జిల్లా. కాంగ్రెస్, టీడీపీ హయాంలో పూర్తిగా ఎండబెట్టారు. నిజాం సాగర్‌ను మునగొట్టారు. గుత్ప- అలీసాగర్ ప్రాజెక్టు రాలేదు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం సాగర్‌ను మల్లన్న సాగర్‌కు లింక్ చేసుకున్నాం. కాళేశ్వరం నీళ్లు వస్తున్నాయి. శ్రీరాం సాగర్ పునరుజ్జీవం ప్రాజెక్టు పెట్టుకున్నాం. వరద కాల్వను రిజర్వాయర్‌గా చేసుకున్నాం. ఈ ముఖ్యమంత్రి వచ్చాక వరద కాల్వను నాశనం చేశారు. కరెంట్ కోతలు ఉన్నాయి. కానీ కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ బ్రహ్మాండగా ఇస్తున్నామని అంటున్నారు. అదంతా తప్పు అని కేసీఆర్ మండిపడ్డారు.

### ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా..?

గత ఐదు నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం అరచేతిలో వైకుంఠం చూపించింది. ఒక్క గ్యారెంటీ కూడా అమలు కాలేదు. కల్యాణ లక్ష్మి తులం బంగారం వచ్చిందా..? వడ్లు కొనడం లేదు. 500 బోనస్ లేదు. బోనస్ బోగస్ అయిపోయింది. పాత ధర కూడా ఇవ్వడం లేదు. తడిసిపోయిన ధాన్యం కొనే దిక్కు లేదు. విద్యార్థులకు ఫీజు రియింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. మేం ఓవర్సీస్ స్కాలర్‌షిప్ పేరిట ఒక్కో విద్యార్థికి రూ. 20 లక్షలు ఇచ్చాం. అది కూడా బంద్ పెట్టారు. కేసీఆర్ కిట్, సీఎంఆర్ఎఫ్ బంద్ పెట్టారు. నేత కార్మికులకు ఆర్డర్లు ఇవ్వడంలేదు. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పరిశ్రమలు తరలిపోయే పరిస్థితి వస్తుంది. ఐదు నెలల్లోనే ఎందుకు మారిపోయింది.. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థత కాదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

# కంప్యూటర్ గుర్తుకే ఓటేద్దాం ఎంసీపీఐ (యు )పార్టీ నే గెలిపిద్దాం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...



పార్లమెంట్ ఎన్నికల్లో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బలపరిచిన బిఎల్ఎఫ్ ఎం సి పి ఐ (యు )అభ్యర్థి వనం సుధాకర్ గెలుపు మద్దతుకై మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజాఫర్ అహమ్మద్ నగర్ ఎంసీపీ ఐ (యు )పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి ఇంటికి ఇంటికి ప్రచారం పాల్గొన్న పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు తాండ్ర కళావతి మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ ఎంసీపీ ఐ (యు) అభ్యర్థి కామ్రేడ్ వనం సుధాకర్ గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం ఏర్పడి ఈ 15 సంవత్సరాలలో ప్రజల ఓట్ల ద్వారా గెలిచి తమ స్వార్ధ ప్రయోజనాల పదవులను అనుభవించి చేవెళ్ల అభివృద్ధిని మేడిపండు చందంగా మార్చారు, దీన్ని ఫలితంగా విద్య,వైద్యం అందలేని వారు, రాజ్యాంగ హక్కులు పొందలేని వారు, ఉపాధి, ఉద్యోగ భద్రత లేని వారు,నిత్యం పెరుగుతున్న ధరలను ఎదుర్కోలేని పేద, మధ్య తరగతి ప్రజలు దుర్భర జీవితాలు ఎదుర్కొంటున్నారు. వీటికి కారణం ఈ దేశాన్ని పరిపాలించిన మతోన్మాద బిజెపి, రాష్ట్ర అభివృద్ధి పేరుతో కల్లబొల్లి మాటలు చెప్పిన బి ఆర్ స్, ప్రజల పైన ఆర్థిక భారాలు మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలు. 2024మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో మతోన్మాద,అవకాశవాద, కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాలను అవలంబించే బిజెపి,బి ఆర్ ఎస్,కాంగ్రెస్ పార్టీలను చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో ఓడించాలని, శ్రామిక, పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ వారి శ్రేయస్సు కోసం నిరంతరం పాటుపడుతున్న అలాగే బహుజన ప్రజానీకానికి సామాజిక, ఆర్థిక,రాజకీయ సమన్యాయం జరగాలని ప్రజల మధ్య పని చేస్తున్న ఎం సిపిఐ (యు ) అభ్యర్థి అయిన కామ్రేడ్ వనం సుధాకర్ కంప్యూటర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజల కు ఓటర్ల కు విజ్ఞప్తి చేశారు.

## పార్లమెంటు ఎలక్షన్లో నామా కి ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్టే : కందాళ ఉపేందర్ రెడ్డి



ఖమ్మం/అక్షిత బ్యూరో :

పార్లమెంటు ఎలక్షన్లో నామా కి ఓటు వేస్తే నాకు ఓటు వేసినట్టే నని పాలేరు మాజీ శాసన సభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నామా నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ కూసుమంచి మండలం గట్టుసింగారం లో గ్రామస్తులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న కందాళ ఉపేందర్ రెడ్డి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ తాత మధుసుధన్ లు పాల్గోన్నారు. ఈ సారి స్థానికుడూ నామా నాగేశ్వరరావునూ భారీ మేజార్టీతో గెలిపించాలని కోరారు.

## ఖమ్మం ఖిల్లాలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ఆత్మీయ సమ్మేళనం

### -జీలానీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వెంకటేష్ కుమార్తె అశ్రిత

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం ఖిల్లా లో మైనార్టీ మహిళా ఆత్మీయ సమ్మేళనం జిల్లా మైనార్టీ నాయకులూ షేక్ జిలానీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథిగా సప్ని రెడ్డి మాట్లాడుతూ పొంగులేటి శ్రీనన్న ఎలా అయితే ప్రజలకు సేవ చేస్తు అందు బాటులో ఉంటున్నారో అదే విధంగా మా మావయ్యా రఘురాం రెడ్డి మీ అందరికీ ఎల్లపుడూ అందుబాటులో ఉంటూ సేవ చేస్తారని వారికీ ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. మాజీ కార్పొరేటర్ షౌకత్



ఆలీ మాట్లాడుతూ ప్రజలకూ 6 పథకాల లో అయిదు అమలు చేస్తుందని అవి అందని అర్హులు ఉంటే వారికి అందే విధంగా కృషి చేస్తానని కాంగ్రెస్ పేదల ప్రభుత్వం అని తెలిపారు. మైనార్టీ నాయకులు షేక్ జిలాని మాట్లాడుతూ దేశంలో హిందు ముస్లిం లు అన్న దమ్ముల కలసి మెలసి ఉండాలంటే ప్రతి ముస్లిం కాంగ్రెస్ కు ఓటు వేసి రఘురామ్ రెడ్డి ని గెలిపించి రాహుల్ గాంధీ ని ప్రధాని గా చేయాలని కోరారు. ఈ కార్య క్రమంలో పాల్గొన్న సప్న రెడ్డి ఆశ్రిత రామసహాయము అర్జున్ రెడ్డి తో పాటు మాజీ కార్పొరేటర్ షౌకత్ అలీ కార్పోరేటర్ అలియా షౌకత్ ఆలీ డివిజన్ ప్రెసిడెంట్ గౌస్ ముక్రమ్ అఫ్సర్ ముకీమ్ గఫూర్ గౌస్ సలీం తదితురులు పాల్గోన్నారు.



## కాంగ్రెస్ పార్టీ పి.సి.సి ప్రతినిధి సత్యం రావు ప్రచారం

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..





చేవెళ్ళ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి కి మద్దతుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం పిసిసి ప్రతినిధి సత్యం రావు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని చందానగర్ డివిజన్ లోని వివిధ కాలనీలలో వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం ను నిర్వహించారు. డప్పు వాయిద్యాలతో, డిజే సౌండ్ ఎఫెక్ట్స్ తో ప్రచారం మోత మోగింది కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి, చేతి గుర్తుకు ఓటు వేయండి అంటూ ఇంటింటికీ తిరిగి కర పత్రంలను పంచుతూ ఓటరులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్లపార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ రంజిత్ రెడ్డి సతీమణి సీత రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జెరిపేటి జైపాల్ ల తో పాటు గా స్టేట్ మైనారిటీ వైస్ చైర్మన్ జమీర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ ప్రెసిడెంట్ ఇలియాస్ షరీఫ్, యువ నాయకులు జెరిపేట్ రాజు, చందానగర్ డివిజన్ ప్రెసిడెంట్ ఆలీ, గోల్కొండ శేఖర్, సునీత, ప్రభాకర్ రెడ్డి, అయ్యాజ్ అహ్మద్, హరికిషన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజన్, సోషల్ మీడియా కన్వీనర్ కవి రాజ్ తలారి, ఉరిటి వెంకట్రావు, శేఖర్ రెడ్డి, పృథ్వీ రాజ్ రెడ్డీ, ఖాజా, మేరాజ్, నందు యాదవ్, షఫీ, శాంత, పార్వతి, తన్వీర్, సంగీత లుడివిజన్ స్థాయి నాయకులు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు ప్రచారంలో పెద్దఎత్తున ప్రచారం లో పాల్గొన్నారు. చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించడానికి అందరూ సమిష్టి చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# నా ప్రాణం ఉన్నంత వరకూ మీతోనే నేను





### -నన్ను కాపాడుకునే బాధ్యత ప్రజలదే

### -ముదిగొండ రోడ్డు షోలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు

ఖమ్మం/అక్షిత బ్యూరో :

కార్యకర్తలే దిశా నిర్దేశకులు వారి ఆశీస్సులు ప్రజల దీవెనలతో పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ ఎస్ అద్భుత విజయంతో చరిత్ర తిరగ రాయబోతున్నామని ఆ పార్టీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముదిగొండ లో ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం నామ నిర్వహించిన రోడ్డు షోకు ప్రజలు బ్రహ్మ రధం పట్టి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలే దేవుళు ళ్ళ వారి సేవకే నా జీవితం అంకితం 25 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉన్నా వారి మధ్యలో ఉంటూ వారి సేవే పరమావధిగా పని చేస్తూ అండగా ఉంటున్నానని నామ పేర్కొన్నారు. తన గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఖమ్మం జిల్లా ప్రజలతోనే మమేకమై ఉంటానని చెప్పారు. కార్యకర్తలకు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏకష్టమొచ్చినా కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నానని అలాగే తనను కూడా కాపాడుకోవాలని అన్నారు. ఈ జిల్లా రైతు బిడ్డను పిలిస్తే పలుకుతాను 24 గంటలు నా ఇంటి తలుపులు ప్రజల కోసం తెరిచే ఉంటాయన్నారు. రెండు సార్లు పార్లమెంట్ కు వెళ్లి తెలంగాణా జిల్లా ప్రయోజనాలు కోసం కేంద్రంతో కొట్లాడానని చెప్పారు. రైతు కు అండగా ఉండి కేంద్రం తెచ్చిన రైతు వ్యతిరేక నల్ల చట్టాలను పోరాడి తిప్పి కొట్టానని చెప్పారు. తాను ఎక్కడున్నా తన జిల్లా ప్రజల కోసమే తన ప్రాణం తాపత్రయ పడుతుందని తెలిపారు. నిత్యం ప్రజలతో ఉంటున్న తనను మంచి మెజార్టీతో గెలిపించి పార్లమెంట్ కు పంపితే మరింత అభివృద్ధి చేస్తానని చెప్పారు. ఓటు అడగడానికి వస్తున్న కాంగ్రెస్ వారిని ప్రజలు హామీల పై నిలదీయాలని ఎందుకు మోసం చేశారో చెప్పాలని గర్జించాలని నామ అన్నారు. ఈ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ మచ్చలేని నీతిమంతుడు నామ నాగేశ్వరరావు జీవితం తెరిచిన పుస్తకమని అన్నారు. అజాత శత్రువు నామ అని ఆయన్ని గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధి కి అవకాశం కల్పించాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు దుర్గ బిచ్చాల తిరుమలరావు బొమ్మెర రామ్మూర్తి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## గెలుపే ధ్యేయంగా, మార్నింగ్ వాకర్స్‌తో కారు గుర్తుకే ఓటు వేయమని కోరుతున్న ఎల్బినగర్ శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి

మల్కాజిగిరి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజిగిరి పార్లమెంటు భా ర స పార్టీ అభ్యర్థి .రాగిడి లక్ష్మారెడ్డి కి మద్దతుగా సోమవారం కొత్తపేట విక్టోరియా మెమోరియల్ గ్రౌండ్స్ నందు పలువురు వాకర్స్ ను కలిసి వచ్చే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు.



## మియాపూర్ అర్.బి.ఆర్ కాంప్లెక్స్ వద్ద వి.జగదీశ్వర్ గౌడ్, బండి రమేష్‌లచే చలివేంద్రం ప్రారంభం...





శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..

వేసవిలో ప్రజల దాహార్తి ని తీర్చడానికి యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన ఆద్వర్యంలో చలివేంద్రంను మియాపూర్ లోని ఆర్.బి.అర్ కాంప్లెక్స్ వద్ద ఆదివారం ఉదయం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వి.జగదీశ్వర్ గౌడ్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొని చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం వారు మాట్లడుతూ ఎండా కాలంలో చల్లని నీరు ప్రతీ రోజు ప్రజలకి అందిస్తూ శనివారము రోజు మజ్జిగ ను అందించడానికి సమాయత్తం అయిన యలమంచి ఉదయ కిరణ్ యువసేన సభ్యుల సేవాభావంను వారు ఈ సంధర్భంగా ప్రశంసించారు. మానవసేవయే మాధవ సేవ కాన్సెప్ట్ తో కాంగ్రెస్ పార్టీ తరపున ఆపన్నులకు చేయూత నివ్వడానికి విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు అందించే ప్రజోపకరమైన కార్యక్రమాలు మరిన్ని మా యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన నుండి మున్ముందు అందిస్తామని యలమంచి ఉదయ్ కిరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మియాపూర్ డివిజన్ నాయకులు ఇలియాస్ షరీఫ్, వీరేందర్ గౌడ్, మనేపల్లి సాంబశివ రావు, గోల్కొండ శేఖర్, ఎం. తిరుపతి, బండారు శ్రీనివాస్ ముదిరాజ్, తాండ్ర రామ చందర్ గౌడ్, మన్నె విజయ్, యలమంచి ఉదయ్ కిరణ్ యువసేన సభ్యులు ఉదయ్ కిరణ్, ఆలపాటి శివాజీ, ఆకుల శరత్, నాని, వంశీ, అమర్, రమేష్, రాంబాబు,శ్రీనివాస్, క్రాంతి, సాయి, శివ, రాజేష్, వినోద్, ప్రవీణ్, సుధీర్ లు స్థానికులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో రామసహాయం రఘురాంరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించండి

-నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉషా కిరణ్




ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఖమ్మం కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఉషా కిరణ్ పిలుపునిచ్చారు. నిన్న ఖమ్మం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దాం గిరిజనుల ఆత్మ గౌరవాన్ని కాపాడుకుందమన్నారు. పది సంవత్సరాల బిజెపి ప్రభుత్వ పరిపాలనలో పేదలను దోచి పెద్దలకు పెట్టిందని ఆరోపించారు. పెట్టుబడి దారి వ్యవస్థను పోషించి రైతుల మధ్యతరగతి ప్రజల నడ్డి విరిచిందని అన్నారు. ఆది వాసుల బతుకులును రోడ్ న పడివేసిన బిజెపి ప్రభుత్వాన్ని ఓడిదమన్నారు. మనువాదాన్ని పోషించి రాజ్యాంగాన్ని విస్మరించి ప్రజాస్వామ్య విలువలను పతనం చేసిందని బడులకు బదులు గుడులు నిర్మించి పేదలను విస్మరించి సన్యాసులకు పట్టం కట్టిందని విమర్శించారు. ఆదివాసుల పక్షపాతి ప్రజల పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీని గెలిపిద్దామని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానిగా చేయడానికి ఖమ్మం నుండి రామసహాయం రఘురాంరెడ్డిని గెలిపించుకుందామన్నారు. తెలంగాణ ఆదివాసి గిరిజన వికేంద్రికరణ అభివృద్ధి కోసం మూడు ప్రత్యేక ఆర్థిక కార్పొరేషన్ లను ఏర్పాటు చేసిన విషయం దృష్టిలో ఉంచుకుని ఆదివాసులు లంబాడీలు ఏకలవ్యలు వారి ఓట్లను ఏకపక్షంగా కాంగ్రెస్ కు వేసి అధిక మెజార్టీతో గెలిపిద్దాం. గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేడ విజయ్ కార్యదర్శి ఎల్లం దేవరాయ్ ఆర్గనైజర్ దేవరమ సురేష్ వలువాయి శ్రీను మహిళలు ఝాన్సీ వినోద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ భావితరాల భవిష్యత్తుకు నరేంద్ర మోడీ

### మల్కాజ్గిరి అభివృద్ధి, సమస్యల పరిష్కారానికై ఈటెల షూరిటీ

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో. భాగంగా మన్సూరాబాద్ డివిజన్ పరిధిలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మల్కాజ్గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను గెలిపించమని కరపత్రాలను పంచుతూ వివిధ కాలనీల ప్రముఖులను కలిశారు. ఎన్నికల ప్రచారం జడ్జస్ కాలనీ. జడ్జస్ కాలనీ ఫేస్ -1సహార స్టేట్స్. శ్రీరామ హిల్స్ కాలనీ. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల సంక్షేమ నాయకులు శ్రీకాంత్, చంద్రారెడ్డి, అంజయ్య గౌడ్ రామచంద్రారెడ్డి మరియు తుంగతుర్తి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, నాయకులు నాంపల్లి రామేశ్వర్, పాతూరి శ్రీధర్ గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice ఆక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## సంపాదకీయం...

# ఆత్మవిశ్వాసం



ప్రముఖ ఆంగ్ల కవయిత్రి ఎలిజబెత్ బారెట్ వికలాంగురాలు. నయం చేయలేని వ్యాధులతో బాధపడుతుంటుంది. తన భర్త రాబర్ట్ బ్రౌనింగ్ ఎప్పుడూ తనను ప్రేమించాలని కోరుకుంటుంది. తన కళ్లు చూసో, సున్నితమైన గొంతు చూసో లేక జాలితోనో కాకుండా%ొ% ఒక వ్యక్తిగా ప్రేమించినప్పుడు మాత్రమే అది నిజమైన ప్రేమ అవుతుంది. భౌతికమైన అందం చూసి ప్రేమిస్తే%ొ% అది మసకబారిపోవచ్చు. ఇలాంటి ప్రేమ, జాలి నాకొద్దు అని 1850లో 'ఇఫ్ దౌ మస్ట్ లవ్ మి' పేరుతో తన భర్తకు రాసిన పద్యాలలో కోరుకుంటుంది. సాధారణంగా అందాన్ని వ్యక్తీకరించడానికో, స్నేహాన్నో, ప్రేమనో చూపడానికో ఒక వ్యక్తి ముఖం మాత్రమే దోహదపడుతుందని నమ్మించే ప్రకటనల ఉదంతాలు అనేకం చూస్తున్నాం. ఈ సౌందర్య ప్రకటనలకు అనుగుణంగాలేని స్త్రీలు వివక్ష, వేధింపులు, సామాజిక ఒత్తిళ్లకు గురవుతున్నారు. 'సౌందర్య లక్షణములో చేరని వెఱ్ఱి వికారము లేవియు లేవు. ఎవరి మతిమాలినతనము వానికి సౌందర్యము' అంటారు పానుగంటి. కంటికి ఇంపుగా కనిపించేదే అందం అనుకుంటారు చాలామంది. ఎన్ని తెలివితేటలున్నా, ఎంత మంచి మనిషైనా%ొ% వాటిని పక్కనపెట్టి ఎదుటి మనిషిలోని లోపాలను ఎంచుతూ అవమాన పరుస్తుంటారు. ఉత్తరప్రదేశ్ అమ్మాయి ప్రాచీ నిగమ్ ఇలాంటి విమర్శలనే ఎదుర్కొన్నది. ఇటీవల యుపి బోర్డు టాపర్ ప్రాచీ నిగమ్ టెన్త్‌లో– 98.5 శాతంతో టాపర్‌గా నిలిచింది.

దీంతో ఆమె ఫొటోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ%ొ% ఆమె మిత్రులు అభినందనలు తెలిపారు. అయితే, ఆమె ముఖంపై వున్న అవాంఛిత రోమాల విషయం సోషల్ మీడియాలో ట్రోల్ చేశారు. నిజానికి ఇది ఆమె తప్పుకాదు%ొ% శరీరంలోని హార్మోన్ల అసమతుల్యతే తప్ప. ఆ బాలిక ప్రతిభను, తెలివితేటలను ప్రశంసించడానికి బదులు, ఆమె ముఖంలో అందాన్ని వెతుకుతున్నారు. చదువే లోకం కాదు, అందానికీ కాస్త సమయం కేటాయించుకోవాలని, వ్యాక్సింగ్ చేయించుకోమన్న వెధవ కూతలతో విపరీతంగా ట్రోల్ చేశారు. బాడీ షేమింగ్ తెర మీదకు రావడంతో, తాను సాధించిన మార్కులు, పరీక్షల్లో తాను చూపిన ప్రతిభ అంతా కనుమరుగైంది. అయితే, ప్రాచీ తనను ఎగతాళి చేసిన ట్రోలర్లకు గట్టి కౌంటరే ఇచ్చింది. 'అంతిమంగా లెక్కలోకి వచ్చేది మార్కులే తప్ప%ొ% ఆహార్యం కాదని' వారి నోళ్లు మూయించింది. 'చాణిక్యుడిని కూడా తన ఆహార్యం చూసి ఎగతాళి చేశారనీ, కానీ అది ఆయనను ప్రభావితం చేయలేద'ని ప్రాచీనిగమ్ గట్టిగానే జవాబు చెప్పింది. ఒక్క ప్రాచీనే కాదు%ొ% కేరళకు చెందిన శైజ– ఇలాంటి సమస్యనే ఎదుర్కొంది. ఆత్మ విశ్వాసంతో తన సమస్యను ఎదుర్కొని 'మీసక్కరి' పేరుతో దేశవ్యాప్తంగా పాపులర్ అయింది. పంజాబ్ సింగర్ హర్నామ్ కౌర్– తన గడ్డంతో గిన్నిస్ బుక్‌లోకి ఎక్కింది. ప్రస్తుతం బాడీషేమింగ్ ఎదుర్కొంటున్న మహిళల కోసం స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేస్తోంది. నిజానికి ఇలాంటివారిలో ఆత్మవిశ్వాసం నింపాలే తప్ప, కించపరిచే వ్యాఖ్యలు చేస్తూ%ొ% వ్యక్తిత్వ హననానికి పాల్పడటం క్షంతవ్యం కాదు. ఆ బాలికకు సంఘీభావం తెలపడం పేరిట వ్యాపారీకరణ తొంగిచూసింది. బోంబే షేవింగ్ కంపెనీ తమ వ్యాపారానికి అనుకూలంగా వాడుకోవాలని ప్రయత్నించింది. సంఘీభావం ముసుగులో ఆమె ఫొటోను కించపరిచే రీతిలోనున్న వ్యాఖ్యలతో ఫుల్‌పేజీ ప్రకటన ఇచ్చింది. గతంలో హిమాలయా ఫేస్ వాష్, ఫెయిర్ అండ్ లవ్లీ ఉత్పత్తులు కూడా నల్లగా వున్నవారిని అవమానించేలా ప్రకటనలు ఇచ్చి, తర్వాత వివాదాలు రావడంతో వెనక్కు తగ్గాయి. ఇప్పుడు బోంబే షేవింగ్ కంపెనీ కూడా అలాగే వెనక్కు తగ్గింది. అందంగా కనబడాలంటూ బడా కార్పొరేట్ సంస్థలు రకరకాల రూపాలలో, లాభాపేక్షే లక్ష్యంగా ఈ తరహా ప్రకటనలిస్తుంటాయి. 'శవాలతో వ్యాపారం చేసేవారు/ ధర్మాన్ని రక్షించే వారెలా అవుతారు?/ వీరిని మానవులుగా భావించడమే అన్యాయం' అంటారు మలాలా. పతంజలి ఉత్పత్తుల పట్ల సుప్రీంకోర్టు ఎన్ని మొట్టికాయలు వేసినా ప్రజలను మోసపుచ్చే ప్రకటనలిస్తూనే వున్నారు. నెస్లే వంటి ఆహార పదార్థాలు హానికరం అని తెలిసినా, వాటి ఉత్పత్తి ఆగదు. మనకు తెలియకుండానే వారి ఆలోచనల్లో, వారి భావజాలంలో కొట్టుకుపోయేలా చేస్తున్నారు. దీని నుంచి జనం బయటపడాలి. ఆత్మన్యూనతా భావనల్లోకి నెట్టబడుతోన్న పిల్లల్లో ఆత్మవిశ్వాసం నింపాలి.

## డిమార్ట్‌కు రూ.563 కోట్ల లాభాలు



న్యూఢిల్లీ :

గడిచిన ఆర్థిక సంవత్సరం (2023–24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో డిమార్ట్ మాతృసంస్థ అవెన్యూ సూపర్‌మర్ట్స్ లిమిటెడ్ నికర లాభాలు 22 శాతం పెరిగి రూ.563..1 కోట్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం ఏడాది ఇదే సమయంలో రూ.460.1 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదేసమయంలో రూ.10,594 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. క్రితం క్యూ4లో 20 శాతం పెరిగి రూ.12,726 కోట్లకు చేరింది.

## ఉల్లి రైతులకు కేంద్రం గుడ్ న్యూస్..

ఢిల్లీ: లోక్‌సభ ఎన్నికల వేళ ఉల్లి రైతులకు కేంద్రం తీపి కబురు చెప్పింది. గతంలో ఉల్లి ఎగుమతులపై విధించిన నిషేధాన్ని ఎత్తివేసింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన విడుదల చేసింది. అలాగే ఉల్లి ఎగుమతి ధరను టన్నుకు రూ. 45, 860 గా నిర్ణయించింది. డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ఎక్స్చేంజ్ విడుదల చేసిన ఓ నోటిఫికేషన్‌లో ఉత్తి ఎగుమతి ధర 500 డాలర్లుగా పేర్కొనడం జరిగింది. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో ఉల్లి రైతులకు మేలు జరగనుంది. ఇక విదేశాలకు ఉల్లి ఎగుమతిపై పూర్తి నిషేధం విధించిన కేంద్ర సర్కార్.. శ్రీలంక, యూఏఈ, బంగ్లాదేశ్ వంటి దేశాలకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో ఉల్లి ఎగుమతిపై నిషేధాన్ని పూర్తిగా ఎత్తివేయాలని ఉల్లి రైతులు, వ్యాపారులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా మహారాష్ట్ర ఉల్లి రైతులు ఈ డిమాండ్‌ను గట్టిగా వినిపించారు. అయితే, దేశంలో ఉల్లి ధరలు పెరుగుతాయనే కారణంతో ప్రభుత్వం నిషేధాన్ని అలాగే కొనసాగించింది. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల సమయంలో నిషేధాన్ని ఎత్తివేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం పట్ల రైతులు, వ్యాపారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఎన్నికల వేళ ఉల్లి స్టంట్



## ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేత

న్యూఢిల్లీ :

దేశంలో ఉల్లి ఎగుమతులపై విధించిన ఆంక్షలను కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసింది. ల్లిపాయల ఎగుమతి విధానాన్ని నిషేధిత జాబితా నుంచి తొలగిస్తూ కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని తెలిపింది. ఎన్నికల వేళ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మహారాష్ట్రలో ఉల్లి రైతుల్లో ప్రభుత్వ వ్యతిరేకత తీవ్ర స్థాయికి చేరింది. ఎగుమతులపై ఆంక్షలను ఎత్తివేయాలని చాలా రోజుల నుంచి రైతులు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో రైతుల నుంచి తీవ్ర నష్టం జరగొచ్చని బిజెపి సర్కార్ భావించినట్లుంది. ఉల్లి ఎగుమతులపై 2023 డిసెంబర్ 8 నుంచి నిషేధం ఉంది. మార్చి 31 వరకు ఈ ఆదేశాలు అమలవుతాయని తొలుత ప్రభుత్వం పేర్కొంది. ఆ గడువును మళ్లీ పొడిగించగా.. తాజాగా ఎత్తివేసింది. ఇప్పటికిప్పుడు వాణిజ్య శాఖ దీన్ని ఎత్తివేయడంతో ఇది ఎన్నికల స్టంట్‌గా నిపుణులు భావిస్తున్నారు. మహారాష్ట్రలో తదుపరి దశ పోలింగ్ జరగనున్న వేళ వాణిజ్య మంత్రిత్వశాఖ ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. మెట్రిక్ టన్నుకు కనీస ఎగుమతి ధరను 550 డాలర్లు (రూ.45,860)గా నిర్ణయించింది. ఇందుకోసం డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఉల్లిపై ప్రభుత్వం 40 శాతం ఎగుమతి సుంకాన్ని విధించింది. ఆరు నెలలుగా ఉల్లి ఎగుమతులపై నిషేధం ఉంది. కాగా.. యుఎఇ, బంగ్లాదేశ్‌లకు మాత్రం పరిమితులతో కూడిన ఎగుమతులకు కేంద్రం అనుమతించింది. తాజా నిర్ణయంతో ఇకపై ప్రపంచంలోనే ఏ దేశానికి అయినా ఎగుమతి చేసుకోవడానికి వీలు కలిగింది.

# తగ్గిన ఐడిబిఐ బ్యాంక్ ఎన్‌పిఎలు

## క్యూ4 లాభాల్లో 44% వృద్ధి

న్యూఢిల్లీ :

ఐడిబిఐ బ్యాంక్ మొండి బాకీలు తగ్గడంతో పాటుగా లాభాల్లో వృద్ధిని ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం (2023–24) మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 44 శాతం వృద్ధితో రూ.1,628.46 కోట్ల నికర లాభాలు సాధించింది. 2022–23 ఇదే క్యూ4లో రూ.1,133.4 కోట్ల లాభాలు ప్రకటించింది. గడిచిన క్యూ4లో ఈ ప్రయివేటు రంగ బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్ఐఐ) 12 శాతం పెరిగి రూ.3,688 కోట్లుగా చోటు చేసుకుంది. మార్చి ముగింపు నాటికి బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తులు 4.53 శాతానికి తగ్గాయి. 2022–23 ఇదే మార్చి ముగింపు నాటికి 6.38 శాతం స్థూల ఎన్‌పిఎలు నమోదయ్యాయి. నికర నిరర్థక ఆస్తులు 0.92 శాతం నుంచి 0.34 శాతానికి తగ్గాయి. 2023–24 తుది డివిడెండ్ కింద ప్రతీ రూ.10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్‌పై రూ.1.50 డివిడెండ్ చెల్లించడానికి బ్యాంక్ బోర్డు ఆమోదం తెలిపింది. గడిచిన ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ మొత్తం నికర లాభాలు 55 శాతం పెరిగి రూ.5,634 కోట్ల ఆల్‌టైం గరిష్టానికి చేరాయి. 2022–23లో రూ.3,645 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.24,942 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన 2023–24లో రూ.30,037 కోట్లకు చేరింది. శుక్రవారం బిఎస్ఇలో ఐడిబిఐ బ్యాంక్ షేర్ 1.91 శాతం తగ్గి రూ.89.41 వద్ద ముగిసింది.

www.aakshitha.com People's voice ఆక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# ఆసుపత్రిల్లో అదనంగా ఒక్క రోజు వైద్య బీమా పరిష్కారాల్లో ఆలస్యం

### 43 శాతం మంది ఆందోళన

### లోకల్ సర్కిల్స్ సర్వేలో వెల్లడి

న్యూఢిల్లీ :

వైద్య బీమా పరిష్కారాల్లో ఆసుపత్రులు, బీమా కంపెనీలు పాలసీదారులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. సకాలంలో క్లెయింలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నాయి. దీంతో పాలసీదారులపై భారం పడుతోంది. క్లెయిం సెటిల్‌మెంట్‌ను ఆలస్యం చేస్తూ ఆసుపత్రుల్లో అదనంగా ఒక్క రోజు ఉండేలా చేస్తున్నారని 43 శాతం మంది పాలసీదారులు ఆందోళన వ్యక్తం చేశారు. లోకల్ సర్కిల్స్ నిర్వహించిన ఓసర్వేలో ఇది వెల్లడయ్యింది. బీమా క్లెయింల పట్ల లోకల్ సర్కిల్స్ 302 జిల్లాల్లోని 39,000 మంది అభిప్రాయాలను సేకరించింది. ఇందులో 67 శాతం మంది పురుషులు, 33 శాతం మంది మహిళలు ఉన్నారు. దేశంలో సాధారణ బీమా పాలసీలను కలిగి ఉన్న భారతీయులలో మోటారు, ఆరోగ్య బీమాలు జాబితాలో అగ్రస్థానంలో ఉన్నాయి. తరువాత గృహ బీమా ఉంది. వైద్య బీమా క్లెయింలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మెజారిటీ ప్రజలు తెలిపారు. బీమా రెగ్యూలేటరీ ఇన్సూరెన్స్ రెగ్యులేటరీ అండ్ డెవలప్‌మెంట్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఐఆర్‌డిఎ) నిబంధనల ప్రకారం.. బీమా కంపెనీలకు అందిన క్లెయిమ్స్‌ల్లో తిరస్కరించినవి, పరిష్కరించినవి తమ వెబ్‌సైట్‌లో పెట్టాలని 93 శాతం మంది పౌరులు డిమాండ్ చేశారు. బీమా కంపెనీలు క్లెయిమ్‌లను తిరస్కరించడం లేదా పాక్షిక మొత్తాన్ని మాత్రమే ఆమోదించడాన్ని ఎక్కువ మంది



తప్పుబట్టారు. క్లెయిమ్ ఆమోదించబడే సమయానికి, రోగి చాలా అలసిపోతున్నారని వాపోయారు. అప్పటికీ బీమా కంపెనీ ఆమోదించని ఖర్చుల కోసం పోరాడే శక్తి వారికి ఉండదు. అలా చేయడానికి వారు మరో రోజు ఆసుపత్రిలో తిరిగితే, ఆ అదనపు రాత్రి బస ఖర్చు వారే భరించాలి. వినియోగదారుల వ్యవహారాల శాఖకు అందిన మొత్తం 5.5 లక్షల పెండింగ్ వినియోగదారుల ఫిర్యాదులలో దాదాపు మూడింట ఒక వంతు లేదా 1.6 లక్షల కేసులు బీమా రంగానికి చెందినవే కావడం గమనార్హం.

# బిఆర్ఎస్ పార్లమెంటు ఎన్నిక రోడ్ షో ప్రచారంలో దద్దరిల్లిన కోదాడ

వేల సంఖ్యలో తరలిన గులాబీ దండు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెసు పార్టీకి తగిన బుద్ధి చెప్పండి

రైతు బిడ్డ కంచర్ల కృష్ణారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలి

మాజీ మంత్రి జిదీగశ్ రెడ్డి పిలుపు









**కోదాడ అక్షిత ప్రతినిది**

సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటుచేసిన బిఆర్ఎస్ పార్టీ లోక్ సభ ఎన్నికల ప్రచారంలో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందించి, కారు గుర్తుపై ఓటు వేయాలని రాష్ట్ర మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి . కోరారు కోదాడ మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన రోడ్ షోలో పార్టీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు సోమవారం రోడ్ షో లో జిల్లా పార్టీ అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్, ఎన్నికల ఇంచార్జ్ సత్తయ్య గౌడ్, నాయకులు పంకజ్ యాదవ్ నల్గొండ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా కోదాడలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేవంత్ సర్కారు ఒక్క జాబ్ నోటిఫికేషన్ అయినా ఇచ్చిందా అని కోమటిరెడ్డి ఫ్యామిలీకి రెండు, జానారెడ్డి ఫ్యామిలీకి రెండు ఉద్యోగాలు వచ్చాయి అని అన్నారుఅసలైన మార్పంటే ఏంటో చూపాలి. కేసీఆర్‌కు అండగా నిలబడాలి అనివారు కోరారు గ్యారంటీలు అమలు చేయడం చేతకాకఒకర్నొకరు తిట్టుకుంటూ బీఆర్ఎస్ పార్టీని నిందిస్తున్నారు. అన్నారుకాంగ్రెస్ పార్టీ ఓట్లు అడిగేముందు ఎన్నికల హామీల గురించి మాట్లాడాలి. అని అన్నారుకేసీఆర్ కి ఎన్ని కష్టాలున్నా రైతుబంధు ఆపలేదు. అనికేసీఆర్ విపక్ష నాయకుడిగా హామీల అమలుపై ప్రశ్నిస్తే నీ చెడ్డి ఊడదీస్తా, పేగులు మెడలో వేసుకుంటా అనటం చాలా విడ్డూరంగా ఉందన్నారు రాష్ట్ర సీఎం మాట్లాడే మాటలేన. ప్రజలు గమనించాలి అన్నారు కేంద్రంలో మనం చక్రం తిప్పాలన్నా, కాంగ్రెస్ మెడలు వంచాలన్నా కారు గుర్తుకు ఓటేయాలి. అని కోరారురేవంత్ సర్కారు వచ్చాక అన్ని పథకాలూ గోవిందా గోవింద. ఇక కాంగ్రెస్ కూడా గోవిందా అని అన్నారుఆరు గ్యారంటీలు అమలు కావాలంటే ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చురుకు పెట్టాలి. అని ప్రజల్ని కోరారు కార్యక్రమంలో కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



# బిజెపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర ను గెలిపించాలి





**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చౌటుప్పల్ పట్టణ పరిధిలోని ముసుగు మధుసూదన్ రెడ్డి కాలేజ్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా కలిసి హాజరైన భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత బీజేపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమలుకానీ హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కోడి గుడ్డుకు గాడిద గుడ్డుకు తేడా తెలియని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను రైతు రుణమాఫీ, రైతుబంధు, ఆసరా పింఛన్లు, మహిళలకు 2500 రూపాయలు, కళ్యాణ లక్ష్మి లక్ష రూపాయల తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లు,విద్యార్థులకు స్కూటీలు, ఇవ్వకుండా ప్రజలను మోసగిస్తున్న మీకు ప్రజలను ఓట్లు అడిగే హక్కు లేదని అన్నారు.ఈ సందర్భంగా జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి చెందాలంటే 3వ సారి మోడీ ప్రధాని చూడాలని అన్నారు. మోడీ గారి నాయకత్వంలో మన భువనగిరి బీజేపి ఎంపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ఎయిమ్స్ తీసుకొచ్చి, మాతా శిశు హాస్పిటల్, జాతీయ రహదారులు, ఎంఎంటీఎస్ రైళ్ళు, ప్రతిపక్షంలో బిఆర్ఎస్ లో ఉన్నా సరే భువనగిరి పార్లమెంటుకు ఎన్నో నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశారని అన్నారు. మంచి సౌమ్యుడు ఒక డాక్టర్ మీ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి బూర నర్సయ్య గౌడ్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు రాష్ట్ర నాయకులు మండలం మరియు జిల్లా, మండల గ్రామ బూత్ నాయకులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోడీ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

-బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజారితో గెలిపించాలి

-బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా

**చౌటుప్పల్, అక్షిత ప్రతినిధి :**

చౌటుప్పల్ బిజెపి కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి అధ్యక్షతన భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ కు మద్దతుగా చౌటుప్పల్ తంగడపల్లి మస్కు మధుసూదన్ రెడ్డి స్టేడియంలో సోమవారం జరిగిన బిజెపి విజయసంకల్ప సభకు ముఖ్యఅతిథిగా బిజెపి జాతీయ అధ్యక్షులు జగత్ ప్రకాష్ నడ్డా జనసభ సభలో పాల్గొని మాట్లాడుతూ... పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో దేశం అన్ని రంగాలలో ఎంతో ఉన్నత ప్రగతిని సాధించిందన్నారు. ప్రజా సేవకు అంకితమైన మన ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఎంపీగా ఉన్నప్పుడు ఎంతో అభివృద్ధి చేశారన్నారు. 10 సంవత్సరాలలో మోడీ నాయకత్వంలో అమోఘమైన మార్పు వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ కుల రాజకీయాలను చేస్తుందన్నారు. బిజెపి రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని తెలిపారు. బిజెపి దేశ సేవకు అంకితమైందని గుర్తు చేశారు.మోడీ హయాంలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని మునుముందు మరింత అభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.ప్రజల కోసం ప్రజల అభివృద్ధి



కోసం పనిచేసే మోదీ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. మోడీ నాయకత్వంలో భారత ఆర్థిక వ్యవస్థ ఎంతో బలపడిందన్నారు. యుద్ధాలు జరుగుతున్న భారతదేశం ఎకనామిని ఐదవ స్థానంలో నిలిపిన ఘనత దేశ ప్రధాని నరేంద్ర మోడీదన్నారు. భారతదేశం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థలో రెండో స్థానంలో నిలిచిందని గుర్తు చేశారు. 80 కోట్ల మందికి నిత్యవసర సరుకులు దేశమంత అందిస్తున్న ఘనత బిజెపి ప్రభుత్వాన్ని దని,ఆహార ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశం అగ్రగామి దేశంగా నిలవాలని ప్రయత్నం మోడీ చేస్తున్నారన్నారు. ప్రధానమంత్రి గ్రామీణ ఆవాస్ యోజన ద్వారా నాలుకోట్ల ఇళ్ల నిర్మాణాన్ని చేపట్టేందుకు బూర నర్సయ్యను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో ప్రతి ఇంటిపై సోలార్ విద్యుత్తు ఏర్పాటు చేయడం, ప్రతి ఇంటిని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు నరేంద్ర మోడీ సర్కార్ ప్రయత్నాలు చేస్తుందన్నా రు. 70 ఏళ్ల వయసు దాటిన భారతదేశ ప్రజలకు కులాలకు, మతాలకు అతీతంగా ఐదు లక్షల రూపాయల ఆరోగ్య భీమా, ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను ప్రజలకు కేంద్ర ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీలు కుల రాజకీయాలు చేస్తూ కుల ప్రభుత్వాలను ఏర్పాటు చేసిన గాని అలాంటి కులతత్వాన్ని పక్కనపెట్టి ప్రజలకు సేవ చేసే పార్టీ బిజెపి పార్టీ అని తెలిపారు. కాంగ్రెస్ లో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, తెలంగాణలో చంద్రశేఖర రావు, హరీష్ రావు, కవిత వీళ్ళందరూ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను రూపుమాపే ప్రయత్నం ప్రాంతీయ పార్టీలు చేస్తున్నాయి దాని అధిగమించి వాటిని నిలబెట్టె ప్రయత్నం బిజెపి ప్రభుత్వం చేస్తుందన్నారు.మోడీ నేతత్వంలోనే రామా మందిర నిర్మాణం జరిగిందని దీనిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలే కపోతున్నాయి అన్నారు. పాకిస్తాన్ లాంటి ఉగ్ర దేశాలపై పోరాడి ఉగ్రవాదులను నామరూపం లేకుండా ఏరి పారేస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని అన్నారు. బిజెపి చేస్తున్నది ఓర్వలేకనే సాక్షాలు కావాలని కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, ప్రజాపా జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, పోలోజు శ్రీధర్ బాబు, ఆలే నాగరాజు, చినుకని మల్లేష్ యాదవ్, ఉడుగు వెంకటేశం,బాతరాజు సత్యం, కాయితి రమేష్ గౌడ్, దాసోజు బిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, బత్తుల జంగయ్య, కడవేరు పాండు, కాసుల వెంకటేశం, ఉబ్బు బిక్షపతి, ఆలే చిరంజీవి, ఉష్కాగుల నాగరాజు, గుజ్జుల శ్రీనివాస్ రెడ్డి, నారెడ్డి దామోదర్ రెడ్డి, వివిధ గ్రామాల భాజపా గ్రామ శాఖ అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో మునగాల ప్రభాకర్ రెడ్డి చేరిక

**చౌటుప్పల్, అక్షిత ప్రతినిధి :**

చౌటుప్పల్ క్యాంపు కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంటు ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో టిఆర్ఎస్ జిల్లా నాయకులు చౌటుప్పల్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఆరెగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మునగాల ప్రభాకర్ రెడ్డి తన అనుచర ఘనంతో సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన చేస్తుందని ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తుండడం అభినందనీయం అన్నారు. శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేస్తున్నారని త్వరలోనే ఆ భగవంతుడి ఆశీర్వాదంతో మునుగోడు ప్రజల దీవెనలతో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి మంత్రి పదవి రావడం ఖాయమన్నారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నేతృత్వంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి భారీ మెజారిటీతో గెలవడం తథ్యం అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ నేతృత్వంలో అన్ని నియోజకవర్గాలు అభివృద్ధి చెందడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో చామల కిరణ్ కుమార్ రెడ్డి విజయం కోసం కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి చౌటుప్పల్ మండల అధ్యక్షులు బోయ దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.



## ఈవీఎం మిషన్ లు పరిశీలించిన కలెక్టర్




**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఈ నెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల వద్ద వరంగల్ జిల్లా పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం పరిశీలించారు.

## చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు గ్రామాల్లో కాంగ్రెస్ శ్రేణుల ప్రచారం



**చేర్యాల(కొమురవెల్లి)మే 6 అక్షిత ప్రతినిధి:**

కొమురవెల్లి మండలం గురువన్న పేట గ్రామంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని గెలిపించాలని కోరుతూ సోమవారం ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కొమురవెల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహదేవుని శ్రీనివాస్, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ పర్వాటకం లక్ష్మారెడ్డి, అయినా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, కొమురవెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, నాయకులు కొయ్యడ శ్రీనివాస్, మెరుగు శ్రీనివాస్, గురవన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మండ్లపల్లి చంద్రం,నల్ల పోచమ్మ దేవాలయం ట్రస్ట్ బోర్డు డైరెక్టర్ వీరేశం, కొమురవెల్లి మండల కాంగ్రెస్ నాయకులు శ్రీనాథ్ రెడ్డి, మల్లం బాలయ్య, సార్ల లింగం, కంకణాల ప్రవీణ్, చింతల రమేష్ మరియు గురువన్నపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడిగే ఐలేని, మధు, బిక్షపతి, అశోక్, వెంకటేశం, గణేష్, బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ..ఓటు వేసిన కమీషనర్



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఎన్నికల విధుల్లో పాల్గొనే స్థానిక, స్థానికేతర అధికారులు, సిబ్బంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సోమవారం స్థానికేతర అధికారి అయిన మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో సుమారు 2595 పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 80శాతం పూర్తయినట్టు అధికారులు తెలిపారు.

## పొలానికి కంచె ఉండాలే కేంద్రంలో బీజేపి ఉండాలే వికారాబాద్ నియోజకవర్గ బిజెపి కో ఆర్డినేటర్ “వడ్ల నందు”

**వికారాబాద్ జిల్లా: అక్షిత: బ్యూరో :**

కోట్ పల్లి మండల పరిధిలోని నాసన్ పల్లి,బార్వాద్ తండా లో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో పాల్గొన్నారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలవాలి చేవెళ్ల అభివృద్ధి పథంలో నడవాలి ఆపద వస్తే ఆదుకునే ఆప్తుడిని మంచి నాయకుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డిని చేవెళ్ల ఎంపీగా గెలిపించుకుందాం అన్నారుఅనంతరంబార్వాద్ తండాకు చెందిన యువకులు వడ్ల నందు సమక్షంలో బిజెపి పార్టీలో చేరిన విజయ్, రవి, రాజు, శ్రావణ్, ప్రేమ్ మరియు వారి అనుచరులు. ఈ కార్యక్రమంలో కొట్ పల్లి మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు పతంగిపండు, రాజ తదితరుల పాల్గొన్నారు.



# విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు మృతి

**వేములపల్లి మే 6 అక్షితప్రతినిధి:**

విద్యుదాఘాతానికి గురై రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన సోమవారం వేములపల్లి మండలంలోని తిమ్మారెడ్డిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిమ్మారెడ్డిగూడెం గ్రామానికి చెందిన చింతరెడ్డి సైదిరెడ్డి, లేకిరెడ్డి మంగమ్మ లపాడిగేదెలు ఇంటి నుంచి రోజువారీగా గ్రామ సమీపంలోని పొలాల్లోకి మేతకు వెళ్ళాయి. పాడి గేదెలు మేత వేసుకుంటూ వెళుతున్న క్రమంలో పొలం గట్టు పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న తీగను తాకడంతో విద్యుదా ఘాతానికి గురై రెండు పాడి గేదలు అక్కడికక్కడే మృతి చెందాయి. మృతి చెందిన పాడి గేదెలు ఒక్కొక్కటి సుమారు40 వేల రూపాయల ఉంటాయని పాడిపై ఆధారపడి జీవిస్తున్న తమకు ప్రభుత్వము





ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# అమరజీవి పురుషోత్తంరెడ్డి సేవలు చిరస్మరణీయం ..మాజీ ఎమ్మెల్యే జూలకంటి



**వేములపల్లి అక్షితప్రతినిధి:**

సీపీఐఎం సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటిసి అమరజీవి కామ్రేడ్ మాలి పురుషోత్తంరెడ్డి సేవలు చిరస్మరణీయమనిమిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. సీపీఐఎం సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటిసి అమరజీవి కామ్రేడ్ మాలి పురుషోత్తంరెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా మండలంలోని మొల్కపట్నం గ్రామంలో పురుషోత్తంరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన వర్ధంతి సభలో మాట్లాడుతూ జూలకంటిరంగన్నమాట్లాడుతూ తోపుచర్ల ఫిర్కాలో సిపిఎం పార్టీ అభివృద్ధికి ప్రజాసమస్యలపరిష్కారానికి అమరజీవి మాలి పురుషోత్తం రెడ్డి చేసిన కృషి ఎన్నటికీ మార్వాలేనిదన్నారు. నేటితరం నాయకులు మాలిపురుషోత్తం రెడ్డి పోరాట పటిమను ఆదర్శంగా తీసుకోని ప్రజాసమస్యలపరిష్కారంలో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ , రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి పాదూరి శశీధర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రవినాయక్, రెమడాల పరుశురాం, రాగిరెడ్డి మంగారెడ్డి, రొండి శ్రీను,ఐద్వా నాయకులు వరలక్ష్మి, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన, సిపిఎం గ్రామశాఖ కార్యదర్శులు రెమడాల బిక్షం, బొమ్మగాని ఎల్లయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి సిపిఎం అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలి

### సిపిఎం జాతీయ నాయకులు సాయిబాబా

**యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :**

భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, లౌకిక రాజ్యాంగ హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం, దేశ ఆర్థిక స్వావలంబన కోసం జరిగే కీలకమైన ఎన్నికల్లో ప్రజలు బిజెపి ఓడించి సిపిఎం ను గెలిపించాలని సిపిఎం జాతీయ నాయకులు సాయిబాబా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుందరయ్య భవన్ , భువనగిరిలో భువనగిరి నియోజకవర్గ బాధ్యుల సమావేశం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సాయిబాబా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి 20 కోట్ల నిరుద్యోగాన్ని




బిజెపి పెంచిందని ఘాటుగా విమర్శించారు. మోడీ సర్కార్ మల్లి గ్యారెంటీ అని ఈ ఎన్నికల్లో బోగస్ ప్రచారం నిర్వహించడాన్ని నిరసించారు. నరేంద్ర మోడీ పరిపాలన విధ్వంసకర పాలనగా సాగిందని అందుకే ప్రజా సమస్యల గురించి ప్రస్తావన లేకుండా ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుల, మత, ప్రాంతీయ వైశాల్యాలను రెచ్చగొడుతూ మరోసారి అధికారానికి రావాలని చూస్తున్నారు ప్రజలు గత పది సంవత్సరాలు బిజెపి అప్రజా స్వామీక పరిపాలనతో విసుగు చెంది ఓట్లు వేయడానికి కూడా ముందుకు రావడంలేదని దీనికి బిజెపి దుర్మార్గపాలని ప్రధాన కారణమని విమర్శించారు. మూడోసారి హ్యాట్రిక్ కోసం ప్రచారం చేస్తున్న బిజెపి అభ్యర్థుల్ని అడుగడుగునా ప్రజలు నిలదీస్తున్నారని బిజెపి ఓటమి ఇప్పటికే కాయమైందని రాబోయే ఐదు దశల ఎన్నికల్లో ప్రజా తీర్పు విలక్షణంగా ఉండబోతుందని అన్నారు. అత్యంత ప్రాధాన్యత కలిగిన ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని చిత్తుగా ఓడించాలని సిపిఎం అభ్యర్థి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్, రాష్ట్ర కమిటీ సభ్యులు జె.వెంకటెష్, కొండమడుగు నర్సింహ, రాష్ట్ర నాయకులు మూడు శోభన్ నాయక్, ఆశలత, మాధవి,రాములు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, మాయ కృష్ణ , పగిళ్ల లింగారెడ్డి , ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు, సిపిఎం నాయకులు పల్లెర్ల అంజయ్య, ప్రసాదం విష్ణు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ కార్మికులపై కక్ష సాధింపు

### మూడు మూడు-పది నెలలుగా అందని వేతనాలు


### ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్న కార్మికులు

**వేములపల్లి మే 6 అక్షితప్రతినిధి:**

దేవుడు వరమిచ్చిన పూజారి కానుకరించని పరిస్థితిలో గ్రామ పంచాయతీలలో చాలిచాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికులపై గ్రామ పంచాయతీ కార్యదర్శులు కక్షసాధింపు చర్యలకు పాల్పడంతో గత పది నెలలుగా వేతనాలు అందకపోవడంతోపూటగడవని పరిస్థితి దాపూరించ్చిందని గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వేములపల్లి మండల కమిటీ నాయకులు పాల్వాయి సైదులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వేములపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయనమాట్లాడుతూ మండలంలోని రావులపెంట,వేములపల్లి, కామేపల్లి ,మంగాపురం,అన్నపురెడ్డిగూడెం, లక్ష్మీదేవిగూడెం, బుగ్గబాయిగూడెం,సల్కునూరు, తిమ్మారెడ్డి గూడెం, గ్రామాలకు చెందిన గ్రామ పంచాయతీ ఉద్యోగులకు మూడు నుంచి పది నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికుల కుటుంబాలు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. కార్మికులకు వేతనాలు రావడం లేదని, పెండింగ్ వేతనాలు చెల్లించాలనిగ్రామ పంచాయతీ కార్యదర్శులను పలుసార్లు ప్రాథేయపడినప్పటికి ప్రయోజనం లేకపోవడంతో ఉన్నతాధికారులకు తమ గోడును విన్నవించుకోవడంజరిగిందన్నారు. గత నెల 29వ న మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి వేతనాలు ఇప్పించమని వినతిపత్రం ఇచ్చిన ప్రయోజనం లేకపోగా కార్మికుల గోడును పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. కార్మికుల పట్ల గ్రామ కార్యదర్శుల తీరు ఇబ్బందిగా మారిందని,ఉన్నంతధికారుల దృష్టికి తమ సమస్యలను తీసుకొని వెళితే మండలాధికారికి దగ్గరికి ఎలా వెళ్లారనికొందరు కార్యదర్శులు కక్ష సాధింపు ధోరణి తో కార్మికులనుతీవ్ర ఇబ్బందులుపెడుతున్నారన్నారు. కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించకపోవడంతో కుటుంబపరిస్థితి భారంగా మారిందని, చేసిన అప్పులు తీర్చలేక తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నంతధికారులు స్పందించి గ్రామ పంచాయతీ కార్మికులకు రావాల్సిన పెండింగ్ వేతనాలను చెల్లించాలని కోరారు. ఈ సమావేశంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ వేములపల్లి మండల కమిటీ నాయకులు సతీష్ వెంకన్న బ్రహ్మచారి పరిపూర్ణాచారి రవి రామయ్య నగేష్ ఆనందం లింగయ్య ఈదమ్మ నాగరాజు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA






# సూపర్‌స్టార్ ఇమేజ్‌కి భిన్నమైన కథతో

రజనీకాంత్ 'వేట్టయాన్' సినిమాకోసం ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. బ్లాక్‌బాస్టర్ 'జైలర్' తర్వాత ఆయన పూర్తి స్థాయి హీరోగా నటిస్తున్న చిత్రం 'వేట్టయాన్'. ఈ సినిమా గురించి ఇందులో కీలక పాత్ర పోషిస్తున్న రానా ఆసక్తికరమైన విషయాలను వెల్లడించారు. ఆయన తాజా ఇంటర్వ్యూలో 'వేట్టయాన్' గురించి మాట్లాడుతూ 'ఈ సినిమాలో నేను భాగమైనందుకు చాలా ఆనందిస్తున్నాను.



# అదేంటో ఇప్పుడే చెప్పను

పరిణితీ చోప్రా అమ్మకూచి. ఆమెకు తన తల్లి రీనా చోప్రా అంటే ఆపారమైన ప్రేమ. వారిద్దరి అనుబంధం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడింది. 'అమ్మ నాకు మంచి ఫ్రెండ్. నాపై ఆమె చూపిస్తున్న ప్రేమను జీవితంలో మరిచిపోలేను. తనకెప్పుడూ రుణపడే ఉంటాను. మా అమ్మది చిన్నపిల్ల మనస్తత్వం. ఇప్పటికీ నేనే చాలా నేర్పుతుంటాను. కొన్ని సందర్భాల్లో నేను తల్లిగా, ఆమె కూతురిగా మారిపోతుంటాం. నాకు స్కూబా డైవింగ్ బాగా వచ్చు. అమ్మక్కూడా నేర్పించా. తను కూడా ఇప్పుడు బాగా స్కూబా ఆడుతుంది. అంతేకాదు, భౌతికంగా ఇద్దరం దూరంగా ఉన్నా, ఆన్‌లైన్‌లో కలిసే ఉంటాం. దూరంగా ఉండి కూడా గేమ్స్ ఆడుకుంటాం. ఈ నెల 12న మదర్స్ డే. ఆ రోజున అమ్మకు గొప్ప గిఫ్ట్ ఇవ్వబోతున్నాను. అదేంటో ఇప్పుడే చెప్పను.. సస్పెన్స్' అని చెప్పుకొచ్చింది పరిణితి చోప్రా.



# రాజమండ్రిలో గేమ్‌చేంజర్

'గేమ్‌చేంజర్' సినిమా విషయం ఎప్పటికప్పుడు కొత్త అప్‌డేట్లు వెలుగు చూస్తున్నాయి. సినిమాపై అంచనాలు ఆకాశంలో ఉండటంతో గాసిప్పులు కూడా అదే స్థాయిలో హల్‌చల్ చేస్తున్నాయి. రీసెంట్ అప్‌డేట్ ప్రకారం ఈ సినిమా కొత్త షెడ్యూల్ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రిలో సోమవారం మొదలుకానున్నదట. ప్రధాన తారాగణం మొత్తం ఈ షెడ్యూల్‌లో భాగం కానున్నారట. కథ ప్రకారం ఇది కీలకమైన షెడ్యూల్ అని, ఈ షెడ్యూల్‌లోనే రామ్‌చరణ్ ఫ్లాష్‌బ్యాక్ ఎపిసోడ్‌ని దర్శకుడు శంకర్ తెరకెక్కించనున్నారని సమాచారం. అంచనాలకు తగ్గట్టుగా భారీ వాణిజ్య విలువలతో రూపొందుతోన్న ఈ సినిమాలో రామ్‌చరణ్ తండ్రికొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. తండ్రి పాత్రకు జోడీగా అంజలి, కొడుకు పాత్రకు జోడీగా కైరా ఆద్వానీ నటిస్తున్నారు. శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, నవీన్‌చంద్ర ఇందులో కీలక పాత్రధారులు. తమన్ స్వరాలందిస్తున్నారు. ఈ చిత్రానికి మాటలు: సాయిమాధవ్ బుర్రా

# నా పేరు వెనుక చాలా కథ ఉంది

'ప్రేమలు' సినిమాతో యువతరం అంతా మమిత ప్రేమలో పడిపోయారు. ఇన్‌స్టాలో ఆమె రీల్స్‌కి ఉన్న ఫాలోయింగ్ మామూలుగా లేదు. సోషల్ మీడియా సంచలనంగా మారింది మమిత. ప్రస్తుతం మలయాళంతోపాటు తమిళంలో కూడా సినిమాలు చేస్తున్నది మమిత. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో తన పేరుకు సంబంధించిన ఆసక్తికరమైన విషయాలను వెల్లడించింది. 'నిజానికి నా పేరు నమిత. మమిత కాదు. నేను పుట్టినప్పుడు హాస్పిటల్ సిబ్బంది బర్త్ సర్టిఫికెట్‌లో నా పేరును మమితగా నమోదు చేశారు. నేను స్కూల్‌లో చేరేటప్పుడు ఈ పొరపాటు వెలుగుచూసింది. ఇంట్లో అందరూ షాక్. ఇక చేసేది లేక మమితగానే స్కూల్లో జాయిన్ అయ్యాను. మమిత అంటే మిఠాయి అని అర్థం.' అంటూ చెప్పుకొచ్చింది మమిత. ఇంకా చెబుతూ 'ప్రేమలు' నా తొలి సినిమా అని అందరూ అనుకుంటున్నారు. నిజానికి అది నా పదహారో సినిమా. మలయాళంలో ఇప్పటికే చాలా సినిమాలు చేశాను.' అని అందంగా నవ్వేసింది మమిత.





# ప్రేమ పాఠశాల

నవీద్‌ఖాన్, స్నేహ శర్మ జంటగా నటిస్తున్న చిత్రం 'ది స్కూల్'. 'ప్లేస్ ఆఫ్ లెర్నింగ్' అనేది ఉపశీర్షిక. వాల్మీకి దర్శకుడు. శివ రెమిడాల నిర్మాత. ఆదివారం హైదరాబాద్‌లో ఈ సినిమా ప్రారంభోత్సవం జరిగింది. ముహూర్తపు సన్నివేశానికి టీఎఫ్‌సీసీ మెంబర్ పద్మిని నాగులపల్లి కెమెరా స్విచాన్ చేసి యూనిట్ సభ్యులకు శుభాకాంక్షలు అందించారు. సహజత్వం ఉట్టిపడేలా సినిమాను తీయగల దర్శకుడు వాల్మీకి అని, వాస్తవసంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రం కచ్చితంగా విజయాన్ని సాధిస్తుందని హీరో నవీద్ ఖాన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంకా దర్శక, నిర్మాతలు కూడా మాట్లాడారు. ఇంద్రజ, కృష్ణభగవాన్, రాజా రవీంద్ర, తదితరులు ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: విజయ్ ఠాకూర్. మాటలు, స్క్రీన్‌ప్లే, సంగీతం, దర్శకత్వం: వాల్మీకి.

# కాంగ్రెస్ బిజెపిలను చిత్తుగా ఓడించాలి...

## పార్లమెంట్ ఎన్నికల్లో క్యామ మల్లేష్ ను గెలిపించాలి...

## జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి...

## భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్షేమ మల్లేశం...





**జనగామ, అక్షత ప్రతినిధి:**

కాంగ్రెస్ బిజెపిలను పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించాలని...జనగామ ఎమ్మెల్యే పల్ల రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీనిధి ఫంక్షన్ హాల్ లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ తో పాల్గొని మాట్లాడుతూ, పోరాటం చేసి తెచ్చుకున్న తెలంగాణలో కాంగ్రెస్ చేతిలో పెట్టడంతో ప్రజలు కష్టాలు మొదలయ్యాయని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపించి కేసీఆర్ వెంట జనం ఉన్నారని నిరూపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో అందరూ ఐక్యంగా నిలిచి ముందుకెళ్లాలని అత్యధిక మెజారిటీ తీసుకురావాలన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలో 420 హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని నెరవేర్చలేదు అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం వస్తే 500కే గ్యాస్ సిలిండర్, 2 లక్షల రుణమాఫీ, నాలుగు వేల పింఛన్ వంటి గ్యారెంటీలు అమలు చేయకపోవడంపై నిలదీయాలని అన్నారు. కాంగ్రెస్ నాయకులు బ్లాక్ మెయిలింగ్ రాజకీయాలకు భయపడేది లేదని స్పష్టిం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను బి ఆర్ఎస్ కార్యకర్తలు ప్రజలకు వివరించి ఓట్లు అడగాలన్నారు. రైతు బంధుకే దిక్కులేదు కానీ రెండు లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. గెలిచిన వెంటనే రుణమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్ రెడ్డి నాలుగు నెలల అయిన ఇప్పటివరకు చేయలేకపోగా ఆగస్టులో చేస్తామని ఎన్నికల కోడ్ ఉందని చెబుతున్నారి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సైనికుల్లాగా పనిచేసే అత్యధిక మెజార్టీతో క్యామ మల్లేశం గెలిపించాలని కోరారు.కాంగ్రెస్ కు ఓటేస్తే దొంగలకు సద్ది కట్టినట్టే అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. ఆరు గ్యారెంటీ లతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే దొంగలకు సద్ది కట్టినట్టే అవుతుందని భువనగిరి బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని రేవంత్ రెడ్డి ఇష్టమున్నట్టుగా మాట్లాడను సరైంది కదా అన్నారు. కానీ నేను మాట్లాడితేనే రేవంత్ రెడ్డి మీద ఉన్న బట్టలు ఉడుతాయని ఘాటుగా విమర్శించారు. ఎన్నికల ముందు హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా నేడు ప్రజల్లోకి వస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఓటుతోని బుద్ధి చెప్పాలన్నారు. కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్లి కాంగ్రెస్ మోసాలను గురించి వివరించి బి ఆర్ ఎస్ పార్టీకి ఓటేయాలని అభ్యర్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ గిరబోయిన భాగ్యలక్ష్మి , పిఎసిఎస్ చైర్మన్ పూర్ణచందర్, మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి కన్వీనర్ ఇరి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి , ఎంపిటిసి ల ఫోరం అధ్యక్షుడు దూడల కనకయ్య , మండల పార్టీ అధ్యక్షులు బోడిగం చంద్ర రెడ్డి, మండల కోఆర్డినేటర్ ఫిరోజ్, మహిళా అధ్యక్షురాలు మద్దికుంట రాధా, మాజీ సర్పంచులు కోనేటి స్వామి, వద్దేపల్లి మల్లారెడ్డి, ముశినిరాజు, మధుప్రసాద్, వివిధ గ్రామాల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బిజెపి ఎంపి అభ్యర్థి తాండ్రాను గెలిపించండి



**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

భారతీయ జనతా పార్టీ స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నేలకొండపల్లి మండల కొత్త కొత్తూరు గ్రామం లో బీజేపీ నేలకొండపల్లి మండల ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.మన్నె కృష్ణరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కనగాల వెంకట్రామయ్య మాట్లాడుతూ మాయ మాటలు చెప్పే కాంగ్రెస్ ను నమ్మే పరిస్థితి లేదన్నారు.రాబోయే రోజుల్లో కానరాని బిఆర్ ఎస్ ను నమ్మొద్దన్నారు.యువతను మోసం చేసిన ఈ రెండు పార్టీలను నమ్మొద్దని దేశ గౌరవ కోసం అయోధ్య రామ మందిర పరిష్కారం చేసిన వ్యక్తి కోసం కరోనా సమయంలో ఉచ్చితంగా రేషన్ ఇచ్చి మోడీ మద్దతు తెలిపి మే 13 న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నరేంద్ర మోడీ ప్రతినిధి ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు కమలం పువ్వు గుర్తు పై ఓటు వేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ రాష్ట్ర నాయకులు షేక్ షర్ఫుద్దీన్ బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి సూరేపల్లి జ్ఞానరత్నం బీజేపీ మండల నాయకులు సయ్యద్ మోహినూద్దీన్ బాజా రామకృష్ణ తోగిటి నాగచారి కందరబోయిన వెంకటరమణ పిట్టల సూరిబాబు నాయకులు కందరబోయిన గోపి అల్లు భూలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రాయపర్తి అక్షిత ప్రతినిది**

మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ యూత్ నాయకులు గాగారపు శ్రీను కొన్ని రోజుల క్రితం ఆనారోగ్యంతో మరణించగా సోమవారం రోజు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వారి కుంటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఈదుల కంటి రవీందర్ రెడ్డీ మండల ముఖ్య నాయకులు సరికొండ కృష్ణారెడ్డి,రే %టాల గోవర్ధన్ రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు రాపాక సోమ్మయ్య ముఖ్య నాయకులు చిట్యాల వెంకన్న, వేల్పుగొండ సతీష్, భూడిద మహేష్,కందుకూరీ కుమార్, యాకయ్య, గు%శీ%డపెల్లి మధు, చిట్యాల యాక్కయ్య, ఎండీ నాసర్,కందుకూరీ భూచ్చయ్య, అనుముల భూచ్చి రేడ్డి,ఎండీ ఖాజా మియా, కత్తి నరేష్, మరియు స్థానిక నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# బచ్చన్నపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

బచ్చున్నపేట మండల కేంద్రం నుండి కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు ఎంపీటీసీ అల్వాల రాధ ఎల్లయ్య ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు కొమ్మూరు ప్రతాపరెడ్డి తనయుడు ప్రశాంత్ రెడ్డి అల్వాల నవీన్, కర్రీ శ్రావణ్ కుమార్, అల్వాల నర్సింగరావు, గుడ్ల మనోహర్, గుడ్ల మల్లేష్, కర్రీ సుధాకర్, కర్రె శ్రీనివాస్, ల కు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరం వారందరూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామల్ల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం తమందరం కృషి చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో బచ్చున్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, జంగిటి విద్యనాథ్ , టౌన్ అధ్యక్షులు మహాత్మ చారి, తదితరులు పాల్గొన్నారు.

# బూర నర్సయ్య గౌడ్ గెలుపుకై ఇంటింట ప్రచారం

చేర్యాల,మే 6 అక్షిత ప్రతినిధి: బీజేపీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపు కై సోమవారం చేర్యాల మండలం వేచరేణి గ్రామ పరిధిలోని ఎల్లదాస్ నగర్ లో బీజేపీ చేర్యాల మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి వెళ్లి నరేంద్రమోడీ చేసే అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి, ఈ సారి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో బూర నర్సయ్య గౌడ్ ను గెలిపించాలని కాలనీ ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు యాసరేణి శ్రీనివాస్,బీజేపీ నాయకులు కాల్వ మహేష్,శ్రీనివాస్, తౌట బాలాజీ, తరిగిప్పుల రాజు, తౌట శ్రీధర్, రాళ్ళబండి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# 11న అమిత్ షా వికారాబాద్ కు రాక

### కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

### బిజెపి పార్టీ రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి



**వికారాబాద్ జిల్లా: అక్షిత: బ్యూరో :**

ఈనెల 11న కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా వికారాబాద్ కు వస్తున్నారని బిజెపి రాష్ట్ర నాయకులు మర్రి శశిధర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు కోకట్ మాధవరెడ్డి అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని రామయ్య గూడా ఎంఐ జి లో బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజేందర్రెడ్డి నివాసంలో బిజెపి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర నాయకుడు మర్రి శశిధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార దుర్వినియోగం ఎలా చేయాలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాగా తెలుసు అని అన్నారు. ఆర్ గ్యారంటీలను అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకి సాధ్యం కాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కేంద్రంలో భారీ మెజార్టీతో బిజెపి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, దేశ ప్రజలు మోడీ పాలనను కోరుకుంటున్నారని అన్నారు. నీతివంతమైన పాలన బిజెపి తోనే సాధ్యమని పేర్కొన్నారు. నరేంద్ర మోడీ 13 సంవత్సరాలు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 10 సంవత్సరాలు భారతదేశ ప్రధానమంత్రిగా సమర్థవంతంగా పరిపాలన చేశాడని అన్నారు. 5 నెలల లోపే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు విరాక్తి వచ్చిందని, ఇలాంటి ప్రభుత్వాన్ని గతంలో ఎన్నడు చూడలేదని ఘాటుగా స్పందించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నీతి నిజాయితీపరుడని ప్రతి ఒక్కరూ కమలం గుర్తుకు ఓటు వేసి బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని అన్నారు. కరోనా సమయంలో ప్రజలను అన్ని విధాలుగా బిజెపి ప్రభుత్వం ఆదుకుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. త్వరలో భారతదేశం మోడీ ఆధ్వర్యంలో అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివరాజ్, బిజెపి మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు ఎస్ కి శిరీష, పట్టణ అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి, పండు గౌడ్, కే పి రాజు, పోకల సతీష్ పాల్గొన్నారు.

# దీపాదాస్ మున్షీ ,జగ్గారెడ్డి లకి సాదర స్వాగతం పలికిన కాట శ్రీనివాస్ గౌడ్



**అక్షిత ప్రతినిధి పటాన్ చెరు..**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ మరియు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి లు కలసి పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ నివాసానికి విచ్చేసిన సందర్భంగా వారికి మర్యాదపూర్వకంగా స్వాగతం పలుకుతూ సన్మానించిన కాట శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కూడా పాల్గొన్నారు.

# కడియం కావ్య గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుడిలా కృషి చేయాలి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

తొర్రూర్ మండలంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి మైనారిటీల ఆత్మీయ సమ్మేళనం పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రేడ్డి ఆధ్వర్యంలో జరిగింది ఈ సందర్భంగా ఝాన్సీ రేడ్డి మాట్లాడుతూ ఇండియా కూటమి బలపర్చిన వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డా.,కడియం కావ్యని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, కోరారు ముస్లింల ఓట్లు కీలకమని, బిజెపి మతతత్వ పాలనను అంతమొందించాలని, మళ్లీ బిజెపి అధికారంలోకి వస్తే దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందన్నారు, ప్రతి ఒక్కరు పార్టీ కోసం ఒక సైనికుడిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ మండల అధ్యక్షులు ఎండి ఆఫ్రోజ్ ఖాన్ మస్జిద్ ఎ నూర్ సదర్ సాబ్ మహ్మద్ హుస్సేన్ ఆలంగీర్ మస్జిద్ సదర్ సాబ్ లిహంజద్ ఖాన్, నయబ్ సదర్ గౌస్ ఖాన్, మౌజాన్ సాబ్ ఫిరోజ్ ఖాన్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహమూద్ మైనారిటీ టౌన్ ప్రెసిడెంట్ ఎండీ ఫిరోజ్ షకీల్ ,ఆఫ్రోజ్ , ఖలీల్, ఫయాజ్, చోటు, జావేద్, సమీర్ మరియు పేర్కవేడు మస్జిద్ సదర్ భాష,రఫీ, రహీమ్, రాజ్మహ్మద్, ఇమామ్, తదితరులు పాల్గొన్నారు.



# కడియం కావ్య గెలుపు కొరకు గ్రామాలలో ప్రచారం చేసిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగ%శీ%గా ఇండియా కూటమి బలపరిచిన వరంగల్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య చేతి గుర్తుకు ఒటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ, రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేసిన గ్యారంటీలు వివరిస్తూ, రాహుల్ గాంధీ ప్రకటించిన ఐదు న్యాయాల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ రాయపర్తి మండల కేంద్రంతో పాటు కాట్రపల్లి బంధనపల్లి గ్రామాలలో ఇంటింటికి ప్రచారం చేస్తూ చేస్తూ ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి, శ్రామిక న్యాయలోని రోజువారి కనీస వేతనం 400 ,మరియు సంక్షేమ పథకాలు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతోని గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఆయా గ్రామ పార్టీ అధ్యక్షులు బాసాటి కిషన్ రావు, రాపాక సోమయ్య మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమూద్ మండల పార్టీ సీనియర్ నాయకులు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కోదాడలో బిజెపి ఇంటింటి ప్రచారం.

**కోదాడ అక్షిత ప్రతినిధి**

పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోదాడ పట్టణ బిజెపి పార్టీ నాయకులు ఓరుగంటి కిట్టు ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓరుగంటి కిట్టు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో 17 ఎంపీ సీట్లు, కేంద్రంలో 400 స్థానాలు సాధించి హ్యాట్రిక్ ప్రధానమంత్రిగా నిలుస్తారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ఇంటింటికీ ప్రచారం చేస్తూ, నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. రాబోయే ఐదేళ్లలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి ఆధ్వర్యంలో కేంద్రం ,రాష్ట్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి అబద్ధపు పథకాలను ప్రవేశపెట్టి ఇంతవరకు నెరవేర్చలేదని అన్నారు. రైతులకు రుణమాఫీ మరిచారన్నారు. మహిళలకు 2500 ఇస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిన ఏ హామీ సక్రమంగా లేదని, హామీలు అమలు పరచకుండా కల్లబొల్లి మాటలు చెబుతుందని అన్నారు. దేశంలో బిజెపి పార్టీ ద్వారానే అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెల్లా జనార్దన్ రావు, ఏలేశ్వరావు, విశ్వనాథం, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు ఖాజాబీ, పి సతీష్ ,వంశి, జయమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం, 7 మే 2024
పేజీలు : 8



## బిజెపిని ఓడించేందుకు సంసిద్ధం కావాలి




వార్త 8లో

# మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం

## కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బాలరాజు, కో ఇన్చార్జి శకుంతల





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజారిటీ స్థానాల్లో గెలుస్తుందని కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి, నల్గొండ లోకసభ ఇంచార్జీ పిట్టల బాలరాజు, కో ఇన్చార్జి కేతిరెడ్డి శకుంతలలు అన్నారు. నల్లగొండ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు కొరకు ప్రచారానికి వచ్చి మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ జరగబోయే లోక్ సభ సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా పరిధిలోగల రెండు లోక్ సభ స్థానాల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. గత పది సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రం లో, భారతదేశంలో ఒక అరాచక పాలన సాగినది తెలంగాణ రాష్ట్రంలో నీళ్లు, నిధులు, నియమకాలు అనే సెంటిమెంట్ తో అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ తన స్వార్థ రాజకీయాలకు తెలంగాణ ప్రాంతానికి చెందాల్సిన నీళ్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అప్పజెప్పి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఒక కుటుంబానికి నిధులను సమకూర్చుకొని, యువకులు, నిరుద్యోగులు, సోమరిపోతులు, తాగుబోతులుగా చేసి ఒక్క కుటుంబాన్ని మాత్రం రాజకీయ ఉద్యోగులుగా మలుచుకోవడం జరిగినది, చివరికి ఏ ప్రాంతం పేరు చెప్పి అధికారంలోకి వచ్చారో ఆ ప్రాంతం పేరును తొలగించి పార్టీ పేరు మార్చుకున్నారన్నారు అదేవిదంగా దేశంలో మతం పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన బిజెపి ఆర్థిక ...మిగతా 2లో




## కారుగుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించండి

వార్త 8లో



## సుంకిశాలలో గడప గడప ప్రచారం

వార్త 8లో



## నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక

# కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి :**

ఆర్మూర్ పార్లమెంటు ఎన్నికల ప్రచారములో భాగంగా మున్సిపల్ కౌన్సిలర్, న్యాయవాది సంగీతాఖాందేష్ ఆధ్వర్యములో ఆర్మూర్ పట్టణము 2 వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి,సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నిజామాబాదు పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి తాటిపత్రి జీవన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఆర్మూర్ కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించినారు. ఈ సందర్భంగా సంగీతా ఖాందేష్ ఇంటిగోడలపై పోస్టర్లు అతికించారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ నాయకులు ఖాందేష్ సత్యం, మక్కల సంతోష్, ఖోడే శ్రీనివాస్, రమేష్, సాయి రామ్, ఉమర్, తదితరులు పాల్గొన్నారు.





## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రఘురాం రెడ్డిని గెలిపించాని ప్రచారం

వార్త 8లో

# మెజారిటీ స్థానాల్లో కాంగ్రెస్ విజయం

(మొదటి పేజీ తరువాయి)

నేరగాల్లకు అండగా ఉంటూ ఒక్కరిద్దరిని ప్రపంచ కుబేరులుగా చేసి దేశంలో వున్నా యువత, రైతులు, అణగారిన పేదలను గాలికి వదిలేసి వివిధ రాష్ట్రాలలో ప్రజాస్వామ్యబద్ధంగా ఏర్పడిన ప్రభుత్వలను ఆర్ధిక నేరగాల్ల సహాయంతో లేదా కొన్ని స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థల సహాయంతో అప్రజాస్వామ్యంగా ప్రభుత్వాలను కూల్చి బిజెపి సొమ్ము చేసుకుంటున్నదన్నారు. నిరంకుశ పాలనకు 2023 శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ కి బుద్ధి చెప్పినట్టుగా దేశంలో బిజెపికి బుద్ధి చెప్పవలసిన సమయం వచ్చినదన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ కి ఒక్కలోక్ సభ స్థానం కూడా గెలిచే పరిస్థితి లేదన్నారు. రాష్ట్ర మంత్రులు ఉత్తంకుమార్రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, మిర్యాలగూడెం నాగార్జున సాగర్ దేవరకొండ కోదాడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మరెడ్డి, కుందూరు జైవీర్ రెడ్డి, బాలునాయక్, ఉత్తమ్ పద్మావతి రెడ్డి, మాజీ మంత్రి దామోదర్రెడ్డి, డీసీసీ అధ్యక్షులు శంకర్ నాయక్ సహాయ సహకారాలతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృషి చేసి రాష్ట్రం లోని 17 లోక్ సభ స్థానంలో కెల్లా రఘువీర్రెడ్డి భారీ మెజార్టీ విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం డోర్ టూ డోర్ ప్రచారం చేయడం జరిగింది. సమావే శంలో నల్గొండ జిల్లా అధ్యక్షులు మేకల సాగర్రెడ్డి, మిర్యాలగూడ మహిళా ఇంచార్జి ఉబ్బపెల్లి ప్రమీల, యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కొప్పుల బాలరాజు, మండల అధ్యక్షుడు ఆకుల పరమేశ్వరీ, మిర్యాలగూడ టౌన్ కాంగ్రెస్ పార్టీ ప్రసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి బాలు, మిర్యాలగూడ సేవాదళ్ యంగ్ బ్రీగెడ్ అధ్యక్షుడు మహ్మద్ ఇమ్రాన్, మిర్యాలగూడ టౌన్ యంగ్ బ్రీగేడ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అశోక్ నాయక్, వెంకటేష్, సాగర్ అధ్యక్షుడు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ముస్లింలపై విషప్రచారం మాని బిజెపి దేశానికి చేసిన మంచి పనులుంటే చెప్పి ఓట్ల అడగాలి

### ఆవాజ్ జిల్లా అధ్యక్షులు అంజద్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



బిజెపి ముస్లింలపై విషప్రచారం మానుకొని, దేశానికి చేసిన మంచిపనులు ఏవైనా ఉంటే వాటిని చెప్పి ప్రజలను ఓట్లు అడగాలని ఆవాజ్ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ అంజద్ హితవు పలికారు. మిర్యాలగూడలో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం పదేళ్ల పాలనలో చెప్పుకోవడానికి ప్రజలకు చేసిన ఒక్క మంచి పని కూడా లేకపోవడం వల్లనే మత విద్వేషాలు రెచ్చగొట్టి మళ్ళీ అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోందని విమర్శించారు. మత విద్వేషాలు రెచ్చగొట్టేలా ప్రసంగాలు చేస్తూ ఎన్నికల నియమావళిని దేశ ప్రధానమంత్రి స్వయంగా ఉల్లంఘించడం అనైతికమన్నారు. మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే వారి పైన ఎన్నికల కమిషన్ కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముస్లిం మైనారిటీలు పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, వెనుకబాటుతనం వంటి సమస్యలతో సతమతమవుతు న్నారని అనేక ప్రభుత్వాన్ని నివేదికలు చెబుతున్నాయని, ఇవేవీ పట్టించుకోకుండా, వాస్తవాలను మరుగుపరిచి బిజెపి మైనారిటీలపై అబద్ధాలతో, అసత్యాలతో విషప్రచారం చేస్తున్నదని బిజెపి వైఖరిని దుయ్యబట్టారు. పైగా ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని అమిత్ షా ప్రకటించడం సరైంది కాదన్నారు. బిజెపి అధికార దాహంతో ప్రజల మధ్య చిచ్చు పెడుతూ లౌకిక వాదాన్ని, మత సామరస్యాన్ని దెబ్బ తీస్తున్నదని అన్నారు. లౌకిక, ప్రజాస్వామ్య విలువలను రక్షించుకోవడానికి బిజెపిని గద్దె దించాలని ఆయన కోరారు. దేశాన్ని, రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని మోడీ నియంతృత్వం నుండి ప్రజలే కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సమావేశంలో ఆవాజ్ జిల్లా ఉపాధ్యక్షులు యండి. ఆయుబ్, ఆవాజ్ జిల్లా నాయకులు ఆఫన్ అలీ, వాదూద్, ఖాజా జమైనోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో ఈవిఎంల కమీషనింగ్ పూర్తి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సామాగ్రి పంపిణీ స్వీకరణ కేంద్రమైన స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల రెండు రోజుల పాటు ఈవిఎంలు, వివిపాట్లు కమిషనింగ్ ప్రక్రియ సోమవారం పూర్తి చేశారు. మిర్యాలగూడ నియోజకవర్గంలోని 264 పోలింగ్ కేంద్రాలకు తరలించే ఈవిఎంలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, 88-మిర్యాలగూడ అసెంబ్లీ సెగ్మెంట్ రాజస్వ మండలాధికారి జి శ్రీనివాస్ రావు పర్యవేక్షణలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవిఎంలు, వివి పాట్లు స్ట్రాంగ్ రూం నందు భద్రపరిచి సీల్ చేయడం జరిగింది. కార్యక్రమంలో తహసీల్దార్లు ఎన్.హరిబాబు, శ్రీనివాస్ శర్మ, జవహర్ లాల్, సురేష్, సర్వే డిప్యూటీ ఇన్స్పెక్టర్ బాలాజీనాయక్, ఆర్ఐలు రామకృష్ణ, సత్యనారాయణ, శ్యాం, ఎసఎ జానీ షరీఫ్ లున్నారు.




## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆకునూరు బి ఆర్ఎస్ నాయకులు



**చేర్యాల,మే 6 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం జనగామ డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాపరెడ్డి మరియు చేర్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ము రవి సమక్షంలో మండలంలోని ఆకునూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు, ఎంపీటీసీ సుంకరి శ్రీధర్ గౌడ్, బిఆర్ఎస్ మండల నాయకులు, ముదిరాజ్ సంఘం మాజీ అధ్యక్షులు బోయిని రాజు, మాజీ ఎంపీటీసీ పల్లె కనుకయ్య మరియు తదితర నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల రాజు, కొమరవెల్లి ఆలయ కమిటీ డైరెక్టర్ చీపురు బిక్షపతి, నాయకులు ఎండి హైమత్, కరెడ్ల మాధవరెడ్డి, వెలుగల రఘువీర్, తాటికొండ రాములు, జమ్ముల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తాటికొండ వేణు, మాజీ మార్కెట్ డైరెక్టర్ తాటికొండ సదానందం మరియు తోళ్ల రాజేశ్వరి, భూమిని బాలరాజు, తాటికొండ సుభాష్, ఏ శ్రీనివాస్, జి వెంకటేష్, ఎండి సద్దాం, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఝాన్సీ రేడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని పేర్కవేడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ



నాయకులు గడ్డం సుధాకర్ తల్లి గడ్డం కమలమ్మ గత కొన్ని రోజుల క్రితం మరణించగా ఆదివారం రోజు పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి వారి కుంటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హమ్య నాయక్ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి మండల మహిళా అధ్యక్షురాలు ఉగా మునిత గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు మండల ముఖ్య నాయకులు సరికొండ కృష్ణారేడ్డి, మహేధర్ రేడ్డి, ఏసీరేడ్డి శ్రీనివాస్ రేడ్డి, గోవర్ధన్ రెడ్డి, గోపాల్ రేడ్డి, మాధటి సుదర్శన్ రేడ్డి,లేతకుల యాదవ రేడ్డి గ్రామ నాయకులు సుతారి యాదగిరి, పూలూరు దామోదర్, బండి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### నేడు ఖమ్మానికి విక్టరీ వెంకటేష్ రాక

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఈ నెల 7వ తేదీన మంగళ వారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. ఈ మేరకు టూర్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేస్తున్న రామసహాయం రఘు రాం రెడ్డి కి వియ్యంకుడు కావడంతో ఆయన గెలుపు కోసం ప్రచారం చేసేందుకు వస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం 5 గంటలకు ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ఇల్లందు క్రాస్ రోడ్ వరకు జరిగే రోడ్ షో లో పాల్గొంటారన్నారు. అనంతరం రాత్రి 8గంటలకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం క్లబ్ లో జరిగే పుర ప్రముఖుల సమ్మేళనంలో పాల్గొంటారని తెలిపారు. కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వెంకటేష్ అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వెంకటేష్ పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# ట్రాన్స్ జెండర్లు శక్తి స్వరూపులు: వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి

**వరంగల్, అక్షిత బ్యూరో:**





ట్రాన్స్ జెండర్లు శక్తి స్వరూపులు అని వరంగల్ జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి అభిప్రాయపడ్డారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకొని 15-వరంగల్ లోక్ సభ నియోజక వర్గపరిధి 106 %-% వరంగల్ (తూర్పు)నియోజక వర్గానికి సంబందించి స్వీప్-2024(సిస్టమాటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ %�d% ఎలక్టోరల్ పార్టిసిపేషన్) అవగాహన కార్యక్రమం లో భాగం గా సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ట్రాన్స్ జెండర్ లకు ఓటు అవగాహన పై ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రాష్ట్ర ఎన్నికల ప్రచార కర్త,రాష్ట్ర ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు లైలా తో కలిసి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భం గా జిల్లా స్వీప్ నోడల్ అధికారి మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్ లను శివ శక్తి రూపం గా భావిస్తారని, తూర్పు నియోజక వర్గం లో 365 మంది ట్రాన్స్ జెండర్ లు ఉన్నట్లు అంచనా అని ట్రాన్స్ జెండర్ లు ఓటు హక్కు సాధించుకోవడానికి 2009 సం.నుండి కృషి చేసి సఫలం అయ్యారని, ఇదే క్రమం లో ఓటు హక్కు వినియోగించుకోవడం మాత్రమే కాకుండా సమాజం లోని ప్రజలను చైతన్యం చేసి పోలింగ్ లో పాల్గొనేలా చూడాలని, ఒక్క ఓటే కదా అనే నిర్లక్షం విడనాడాలని ఒక్క ఓటు ద్వారా ఎంతోమంది ఓటమి గెలుపులు నిర్ధారణ అయ్యాయని అన్నారు. అదనపు కమిషనర్ మాట్లాడుతూ కుల మత ప్రాంత భేదాలకు అతీతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఓటు వేసే రోజును సెలవు దినం గా భావించకుండా దేశ రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే రోజుగా చూడాలని పట్టణ ప్రాంతాల్లో ఓటింగ్ శాతం తక్కువగా నమోదు కావడం ఆందోళన కరమని ఓటు హక్కు పౌరుల బాధ్యత అనే విషయాన్ని మరువరాదని అన్నారు. రాష్ట్ర ఎన్నికల ఐకాన్ ట్రాన్స్ జెండర్ లైలా మాట్లాడుతూ నిజాయితీ గా ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఓటు వేయాలని ట్రాన్ జెండర్ ల ఐక్యత కారణం గానే ఓటు హక్కు సాదించుకోగలిగామని ఇదే ఐక్యతను ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటింగ్ శాతం పెంచడమే కాకుండా సామాజిక మాధ్యమాల వేదిక గా ఓటరు అవగాహన రీల్స్ ద్వారా ట్రాన్స్ జెండర్ లు ఓటర్లలో చైతన్యం కలిగిస్తారనే ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు ట్రాన్స్ జెండర్ లతో ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా పి డబ్ల్యు డి నోడల్ అధికారి సత్యవాణి సెక్రటరీ విజయ లక్ష్మి టి పి ఆర్ ఓ కోలా రాజేష్ కుమార్ నర్సంపేట స్వీప్ నోడల్ అధికారి వింధ్య రాణి టి ఏం సి రమేష్ జిల్లా ట్రాన్స్ జెండర్ అధ్యక్షురాలు రంజిత కమ్యూనిటీ ఆర్గనైజర్ లతో పాటు ట్రాన్స్ జెండర్ లు అశ్విని రోషిణి రేష్మా మేఘన స్వప్న రాధ పాల్గొన్నారు.

# భువనగిరి పార్లమెంట్ అభ్యర్ధి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం రోజు జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారి ఆదేశం మేరకు సోమవారం రోజు బచ్చనపేట మండలంలోని కొన్నే గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గారి గెలుపు కొసం శివాలయం లో స్వామి గుడి దగ్గర కొబ్బరికాయ కొట్టి పూజలు చేసి ఇంటింటా ప్రచారం కార్యక్రమం నిర్వహించారుగ్రామా శాఖ అధ్యక్షులు గుత్తి సిద్దు రాములు ఆధ్వర్యంలో ఆనవైతిగా ఈసారి కూడా ఇందిరమ్మ కాలనీలో డోర్ టు డోర్ ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ అభిమానులు తదితరులు డోర్ టు డోర్ ప్రచారంలో పాల్గొన్నారు...

# నష్టపోయిన పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు....



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని పాలకుర్తి, దేవరుప్పుల, కొడకండ్ల, లింగాల ఘన్పూర్ మండలాల్లో నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి, వడగండ్ల వానకు నష్టపోయిన మామిడి తోటలు, వరి, మొక్కజొన్న పంటలను జిల్లా వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు వినోద్ కుమార్, కేఆర్ లత పరిశీలించారు.ఈ సందర్భంగా పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో పంట నష్టపోయిన రైతులతో సమావేశమై పంట నష్ట వివరాలను జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలియజేశారు. దాదాపు 619 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్లుగా ప్రాథమిక నివేదికను ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. అదే విధంగా రైతుల వారీగా పూర్తి సమగ్ర నివేదికను తయారు చేసి సమర్పించవలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్ధి కుందూరు రఘువీర్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

## మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు వార్డులో గడప,గడపకు ప్రచారం.

**కోదాడ అక్షిత బ్రతునిది**



నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు. రఘువీర్ రెడ్డి ని విజయాన్ని కాంక్షిస్తూ కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం గడప,గడపకు ప్రచారాన్ని ప్రారంభించారు. శ్రీరంగాపు రంలోని మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల. కోటేశ్వరరావు 5వ వార్డులో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సామీనేని. ప్రమీల లు హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం జరుగుతుందన్నారు.చేతి గుర్తుకు ఓటు వేసి ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి మహబూబ్ జానీ, పట్టణ అధ్యక్షులు వంగవీటి. రామారావు, మాజీ ఎంపీటీసీ అంబడికర్ర.శ్రీనివాసరావు, చంద. నిర్మల, చిత్తలూరి. శివయ్య, మల్లు. వెంకట్ రెడ్డి, శిరం శెట్టి. వెంకటేశ్వరు పాల్గొన్నారు.



# ఖమ్మం ఎంపి స్థానంతో తెలంగాణ జన సమితి సమన్వయకర్తల నియామకం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం ప్లారమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ గా గోపగాని శంకర్రావు తో పాటు 7 శాసనసభా నియోజకవర్గాలకు తెలంగాణ జన సమితి పార్టీ కి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ ఏర్పాటైన సమన్వయ కమిటి సభ్యులుగా నియమిస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఆదేశాల మేరకు ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ లను నియమించింది.సత్తుపల్లి -బి బాబు.అశ్వరరావుపేట- షేక్ నభీ సాహెబ్ .కొత్తగూడెం- బి దేవధానం.మధిర -సర్దార్ హుస్సేన్.పాలేరు- బెల్లంకొండ నాగేశ్వరరావు.ఖమ్మం -బట్టు రాజేందర్ నాయక్.వైరా -నునావత్ రవీందర్ నాయక్.అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జులుగా తెలంగాణ ఉద్యమకారులను ప్రజాస్వామికవాదులను ప్రజాసంఘాలను కుల సంలు కలిసి ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని అత్యధిక మేజార్జితో గెలిపించి అవీనీతీ మతతత్వ పార్టీలు అయిన బిఆర్ యస్ బిజెపి పార్టీలను చిత్తుగా ఓడిస్తూ శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు.



# గుంపులుగా చేరకుండా చూడాలి

## గ్రామాలపై, పోలింగ్ కేంద్రాల పై అవగాహన ఉండాలి.

## రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి




**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

లోక్ సభ ఎన్నికల దృష్ట్యా జిల్లాలో పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఉంటుందని జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే ఐపిఎస్ గారు అన్నారు. ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు నల్గొండ పార్లమెంట్ పరిధి కోదాడ, హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల రూట్ మొబైల్స్ నందు విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సామాగ్రి స్ట్రాంగ్ రూం ల నుండి పోలింగ్ కేంద్రాలకు తరలించడం నుండి ఎన్నికల ముగిసి మళ్ళీ స్ట్రాంగ్ రూం లకు చేరేవరకు రూట్ మొబైల్స్ సిబ్బంది చాలా అప్రమత్తంగా పని చేయాలని, గ్రామాల్లో పరిస్థితులు గమనిస్తూ %జుఎవీ% లకు, ఎన్నికల సామాగ్రి, ఎన్నికల విధులు సిబ్బందికి పూర్తి భద్రత కల్పించడం లో రూట్ మొబైల్స్ సిబ్బందిది ప్రధానమైన భూమిక, ముఖ్యమైన పని అని ఎస్పి గారు అన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహణలో రూట్ మొబైల్స్ యొక్క పనిని, ప్రణాళికను సిబ్బందికి వివరించి సలహాలు అందించారు. పోలింగ్ కేంద్రాలు, గ్రామాల్లో పరిస్థితులు అన్ని అవగాహన కలిగి ఉండాలి అని తెలిపినారు. అధికారులతో సమన్వయంతో పని చేయాలి పోలింగ్ కేంద్రాల్లో విధుల్లో ఉన్న అధికారులు, సెక్టార్ అధికారుల ఫోన్ నంబర్స్ కలిగి ఉండాలి, ఎలాంటి సమస్యా వచ్చిన అధికారులకు సమాచారం ఇవ్వాలి అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి నాగేశ్వరరావు, కోదాడ %ఋూా% శ్రీధర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు రజిత రెడ్డి, చరమంద రాజు, ఎలక్షన్ సెల్ సిబ్బంది, టెక్నికల్ టీం సిబ్బంది, రూట్ మొబైల్ సిబ్బంది ఉన్నారు.

**– సెంట్రల్ ఆర్మ్డ్ సిబ్బంది వినియోగం.**

అధికారుకు జిల్లాలో పరిస్థితులు వివరించిన ఎస్పి గారు. జిల్లా ఎన్నికల నిర్వహణలో జిల్లా పోలీసు సిబ్బందికి అనుబంధంగా సెంట్రల్ ఆర్మ్డ్ పోలీసు సిబ్బంది, తమిళనాడు, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల పోలీసు సిబ్బంది విధులు నిర్వహిస్తారని ఎస్పి గారు అన్నారు. ఈ సందర్భంగా ఆయా పోలీస్, సైనిక అధికారులతో ఎస్పి గారు మాట్లాడి జిల్లా లో ఎన్నికల విధులు, జిల్లా పరిస్థితులు వివరించారు. సిబ్బందికి గైడ్ గా స్థానిక పోలీసులు అందుబాటులో ఉంటారు అని అన్నారు. ఎన్నికల సామాగ్రికి ఆర్మ్డ్ రక్షణ కల్పించడం, ఎస్కార్ట్, స్ట్రాంగ్ రూమ్ గార్డ్స్, పోలింగ్ కేంద్రం వద్ద రక్షణ కల్పించడం ముఖ్యమైన విధులు అని వివరించారు. బాగా పని చేసి ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడం కోసం జిల్లా పోలీసుకు సహాయ సహకారాలు అందించాలని అధికారులను కోరినారు.

**– ప్రజావాణి కార్యక్రమానికి 8 పిర్యాదులు.**

ప్రయాణ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అపరిచితులను నమ్మి బ్యాగ్స్, సంచులు ఇవ్వొద్దు అని ఎస్పి రాహుల్ హెగ్డే అన్నారు. ఈరోజు జిల్లా పోలీసు కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన 8 పిర్యాదులు స్వీకరించి సమస్యలపై మాట్లాడినారు. త్వరగా పరిశీలించి బాధితులకు బరోసా కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. పండుగలు, ఉత్సవాలు నిర్వహించుకునేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఒకరికొకరు దాడులు చేసుకోవద్దు అని కోరినారు. జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అనుమతులు లేకుండా ఎవ్వరూ కూడా సభలు సమావేశాలు నిర్వహించేవద్దు అన్నారు.

# జిల్లాలో వివిధ ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన: జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం నాడు, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం, కొడకండ్ల మండలంలోని మొండ్రాయి, పాకాల, నరసింగాపురం పీఏసీఎస్, ఐకేపీ కొనుగోలు కేంద్రాలు, పాలకుర్తి మండలంలోని వావిలాల, మల్లంపల్లి, మంచుప్ల, ఎల్లరాయని తొర్రూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, చిల్పూరు మండలంలోని పళ్లగుట్ట, కృష్ణాజీగూడెం పీపీసీ కేంద్రాలు, ఘనపూర్ (స్టేషన్) మండలంలోని ఇప్పగూడెం కొనుగోలు కేంద్రాలు, రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సందర్శించి, నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షం కారణంగా తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎక్కడా కూడా ధాన్యం తడవలేదని పేర్కొన్నారు. అకాల వర్షం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తగిన చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లను



త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. అనంతరం దేవరుప్పుల మండలంలోని అనంత రామ ఇండస్ట్రీస్ (మిల్లును) సందర్శించి మాట్లాడారు. అదనంగా హామాలీలను నియమించుకొని ఎటువంటి ఆలస్యం లేకుండా ధాన్యం బస్తాలను వెంటనే అన్లోడింగ్ చేయాలన్నారు. రోజూవారీ సీఎంఆర్ లక్ష్యాలను త్వరగా పూర్తిచేయాలని తెలిపారు. రైతులందరికీ ముఖ్యంగా తెలియజేయునది ఏమనగా అకాల వర్షం కారణంగా ధాన్యం తడిసినచో ఏ రైతూ కూడా అధైర్యపడవద్దని, కొనుగోలు కేంద్రంలోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రాల పర్యవేక్షణలో డీఎం సీఎస్ ప్రసాద్, డీసీఓ రాజేందర్ రెడ్డి, డీటీ సీఎస్ శ్రీనివాస్, దేవా, పాల్గొన్నారు.



# రవి కుమార్ యాదవ్ ఇంటింటికి బిజెపి ప్రచారం

## కమలం పువ్వుకే ఓటు వేయండి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని గెలిపించండి

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి :**

చేవెళ్ల పార్లమెంటు ప్రజలంతా బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంటే ఉన్నారన్నారు రవి కుమార్ యాదవ్ సోమవారం శేర్లింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ కృష్ణవేణి నగర్, శ్రీరామ నగర్ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ దేశంలో మరోసారి నరేంద్ర మోడీ నాయకత్వం లోని భారతీయ జనతా పార్టీ ఘనవిజయం సాధించ బోతున్నదని ధీమా వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు చేవెళ్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడ్డాయని వారంతా మరోసారి మోదీని ప్రధాని చేయడానికి సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి నాయకత్వం పట్ల, ప్రజాసేవపై ఆయనకున్న శ్రద్ధ ఆసక్తులు ప్రజలందరినీ విశేషంగా ఆదరించాయని అన్నారు. మే 13న జరగనున్న పోలింగ్లో ప్రజలంతా స్వచ్ఛందంగా తరలి వచ్చి భారీ మెజార్టీతో కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలిపించాలని రవి కుమార్ యాదవ్ పిలుపునిస్తూ కొత్తగా పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో భారతీయ పార్టీ సీనియర్ నాయకులు రామరాజు, నవీన్ గౌడ్, అరుణ్ కుమార్ శేషయ్య, వెలగల శ్రీనివాస్, వేణుగోపాల్ యాదవ్, వీరాచారి, సునీల్ రెడ్డి, సీతారామరాజు,శ్రీనివాస్. సైదులు, ఎం.కె. దేవ్, వెంకట్, వీరు యాదవ్ ,నాగరాజ్, బాలకృష్ణ, బాలాజీ, కృష్ణ, సిద్ది నరేష్, సైదమ్మ ,జ్యోతి, మొదలగు వారు పాల్గొన్నారు.



# సునీత అమ్మకు అడుగడుగునా స్వాగతం నీరాజనం పలికిన 31 వ వార్డు ప్రజలు

సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:

31వ వార్డు బీ ఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి వార్డు లోని ప్రతి ఇంటికి వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని, డోర్ స్టిక్కర్స్ వేస్తూ కర పత్రాలు పంచుతూ ఇంటింటికి తిరిగి ప్రచారం చేయడం జరిగింది ఈ సందర్భంగా, స్థానిక గౌ,శాసనసభ్యులు జగదీశ్ రెడ్డి. సతీమణి సునీతా జగదీశ్ రెడ్డి , నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మళ్ళీ పునరనిర్మాణం జరగాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని తెలిపారు,కాంగ్రెస్ ఆచరణలో సాధ్యం కాని హామీలతో మాయ మాటలు చెప్పి అధికారం లోకి వచ్చిన తెలంగాణ ఇప్పుడు కాంగ్రెస్ చేతిలో బంధీ అయ్యిందని,మాజీ మంత్రి వర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి జిల్లాకు చేసిన అభివృద్ధి గురించి ఇప్పుడు గుర్తుకు తెచ్చుకుంటున్నారని ఈ ఐదు నెలల గ్యాప్ లో ప్రజల కు బీ ఆర్ఎస్ కు కాంగ్రెస్ పరిపాలన కు తేడా ఏంటో పూర్తిగా అర్థమైంది అని ఎక్కడికి వెళ్లిన ప్రజల స్పందన చూస్తుంటే కంచర్ల కృష్ణారెడ్డిగెలుపు తథ్యం అని తెలిపారు కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ బీ ఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి బూర బాల సైదులు గౌడ్,స్థానిక కౌన్సిలర్స్ సుంకరి రమేష్, మడిపల్లి విక్రమ్,కొండపల్లి సాగర్ రెడ్డి,పార్టీ సీనియర్ నాయకులు ,సయ్యద్ సలీం, రంగినేని ఉపేందర్ రావు,బొమ్మగాని శ్రీనివాస్ గౌడ్,నల్లపాటి అప్పారావు,బత్తుల రమేష్,ఎండీ తాహెర్, కౌశిక్ రెడ్డి, సల్మా, సారంగుల కరుణశ్రీ ,కళ్లేపల్లి మహేశ్వరి, చెనగాని అంజమ్మ , 31వార్డు బీఆర్ఎస్ నాయకులునాయకులు రాపర్తి సురేష్ జానీ బాయ్ అజ్మత్ దేవరపు లింగారెడ్డి ధరవాత్ వేణు కిషన్ నాయక్ శేరి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు





# ఖమ్మంలో ఎమ్మార్పీయస్ టిఎయ్ మద్దతు రఘురాం రెడ్డికి-

## జాతీయ ఉపాధ్యక్షులు లంక వెంకటేశ్వర్లు



ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ లంక వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి తప్పిన బిజెపికి ఈ పార్లమెంటు ఎలక్షన్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని ఎస్సీ లో ఉన్నటువంటి 59 ఉపకులాలు ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీల అందరం కలిసి కాంగ్రెస్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ ఇన్చార్జి. హెచ్ హరీష్ హెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మాదిగలంతా ఏకమై దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకరావలన్నారు. ఈ కార్యక్రమంలో వేంసూరు మండల అధ్యక్షులు మేకల వెంకటేశ్వర్లు కల్లూరు మండల అధ్యక్షులు వేల్పుల జానీ సత్తుపల్లి మండల ఇన్చార్జి నాగేశ్వరావు రూరల్ మండల అధ్యక్షుడు గుగ్గిల వెంకట నారాయణ నాగేశ్వరావు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండే

## - చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయం

## - మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



నాంపల్లి, అక్షిత న్యూస్:

భువనగిరి పార్లమెంట్ ప్రచారంలో భాగంగా సోమవారం మునుగోడు నియోజకవర్గం నాంపల్లి మండల కేంద్రంలోని స్థానిక సక్కు సునంద ఫంక్షన్ హాల్లో నాంపల్లి మండల బూత్ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కత్తి రవీందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు, భువనగిరి పార్లమెంట్ ఎలక్షన్ ఇంచార్జ్ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్క బూతు సభ్యులు, కార్యకర్తలు, మండల నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జులు ప్రతి ఒక్కరు కష్టపడి భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని, గెలిపించే బాధ్యత నామీద మనందరి మీద ఉందన్నారు. మనందరం కష్టపడి అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని ఆయన అన్నారు. ఎలక్షన్ అయిపోయిన తర్వాత నాంపల్లి మండల కేంద్రంలో కొత్త బస్టాండ్ కొన్ని గ్రామాలకు లింక్ రోడ్లు తారు రోడ్లు బస్సు సౌకర్యం అదేవిధంగా కిష్టరాన్ని పెల్లి ప్రాజెక్టు తొందరగా పూర్తి చేసి ప్రతి ఎకరానికి నీరు అందించి నాంపల్లి మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఇన్చార్జి పున్నం కైలాస్ నేత, స్థానిక జడ్పీటిసి ఏవీ రెడ్డి జిల్లా నాయకులు రఘుపతి రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు పూల వెంకటయ్య,కొమ్ము భిక్షం, వైస్ ఎంపీపీ పానుగంటి రజిని వెంకన్న గౌడ్, ఎఫ్ సి ఎస్ చైర్మన్ నర్సిరెడ్డి, మండల నాయకులు గజ్జల శివారెడ్డి శీలం జగన్మోహన్ రెడ్డి, గబ్బర్, పెద్దిరాజు రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ పానుగంటి వెంకటయ్య, తాజా మాజీ సర్పంచులు దామెర యాదగిరి, సత్యనారాయణ రెడ్డి, అబ్బనబోయిన చందు, మండల నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చామల కిరణ్ గెలుపుకై ప్రతి ఒక్కరు కృషి చేయాలి

చేర్యాల,మే 6 అక్షిత ప్రతినిధి:

కాంగ్రెస్ జనగామ డిసిసి అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం చేర్యాల మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుల, కార్యకర్తలతో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసంలో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల మే13వ తారీఖున జరిగే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి అత్యధిక మెజార్టీ వచ్చే విధంగా కృషి చేయాలని కోరుతూ, మన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలను గ్రామాల్లోని ప్రతీ ఓటరు కు వివరిస్తూ, భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పట్టణ మరియు గ్రామాల్లోని ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# పేదల కోసం పోరాడే జహంగీర్‌ను ఎంపీగా గెలిపించండి

## నారి ఐలయ్య సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు



**వలిగొండ అక్షిత రిపోర్టర్**

నిరంతరం పేదలు వ్యవసాయ కార్మికులు రైతుల సమస్యలపై పోరాడే సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య ప్రజలకు విజ్ఞప్తి చేశారు మండల పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం రైతులు వ్యవసాయ కూలీలు కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సిపిఎం ఎంపీ అభ్యర్థి జహంగీర్ ను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో జహంగీర్ గెలిస్తే ఈ ప్రాంతంలో ఉన్న ట్రిబుల్ ఆర్ బాధితుల సమస్యను పరిష్కారం చేయడానికి కృషి చేస్తారని పార్లమెంట్ వేదికగా అలైన్మెంట్ మార్పు కోసం పోరాడుతారని తెలిపారు ఇప్పటిదాకా జరిగిన అనేక ఆందోళనలో సిపిఎం పార్టీ అగ్ర భాగాన నిలిచిందని భవిష్యత్తులో జహంగీర్ గెలిస్తే ప్రజలకు భువనగిరి కేంద్రంగా అందుబాటులో ఉంటారని తెలిపారు డబ్బున్న వాళ్ళు కార్పొరేట్ అధిపతులు గెలవడం ద్వారా ప్రజలకు మరిన్ని కష్టాలు తప్ప ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం జరగదన్నారు ధరల పెరుగుదలను నియంత్రించాలంటే పార్లమెంట్ వేదికగా పోరాడే వారు కావాలని,ఉపాధి హామీ పథకం చట్ట రక్షణ కోసం పోరాడే సిపిఎం అభ్యర్థి జహంగీర్ కు అవకాశం ఇచ్చి ఎన్నికల్లో గెలిపించాలని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరు బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి శాఖ కార్యదర్శి మెట్టు రవీందర్ రెడ్డి నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి చేగూరి రాములు ఎస్ఎఫ్ఐ మండల నాయకులు వేముల జ్యోతిబసు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో బూర నర్సయ్య గౌడ్ గెలిపే లక్ష్యం...

## జనగామ నియోజకవర్గ ప్రబరి హరి గౌడ్...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

సోమవారం రోజు భువనగిరి బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపే లక్ష్యంగా నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు బచ్చన్న పేట మండల బిజెపి అధ్యక్షులు చిమ్మాల నరేందర్ రెడ్డి ఆధ్వ ర్యంలో మండలం నుండి భారీగా బీజేపీ శ్రేణులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి జాతీయ బిజెపి అధ్యక్షులు జేపీ నడ్డా రావడం జరుగుతుంది అన్నారు. మరోసారి నరేంద్ర మోడీ గారిని ప్రధాని చేయవలసిన సంకల్పంతో ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. బూర నర్సయ్య గౌడ్ గారిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు... ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సద్ది సోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కందుకూరి నవీన్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, సోషల్ మీడియా జిల్లా కో- కన్వీనర్ గద్ద రాజు, కిసాన్ మో మండల అధ్యక్షులు కనకయ్య, పురాణం రాంబాబు, రాజశేఖర్, తేలు కంటి భరత్, రమేష్, భాస్కర్, మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలింపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం...



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం లోని అలింపూర్ గ్రామంలో కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎంపిటిసి మసూద్, కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడపగడపకు ప్రచారం చేస్తూ ఉపాధి పనుల దగ్గర కూలీలను కలుస్తూ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలింపుర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కర్ణాకర్, సీనియర్ నాయకులు మంతపూరి రాములు, శాంతయ్య , సత్యనారాయణ, పెదపాటి కరుణాకర్, ఎండి నజీర్, భాస్కర్, శ్రీనివాస్, పోరెడ్డి రాజు, ఎలికట్టే యాదగిరి, పాకల యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి సంపత్, పరమేశ్వర్, కర్ణాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి అంతా ఆగం ఆగం

## - నేలమటమైనవిద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు చెట్లు ఇంటి పైకప్పులు

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

నాంపల్లి మండలంలోని దామెర నేమిళ్ల గూడెం గ్రామాలలో ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఉరుములు మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది ఈదురు గాలులకు వర్షం తాకిడికి దామెర గ్రామంలో పెద్ద మొత్తంలో చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగి పడిపోయాయి అదేవిధంగా ట్రాన్స్ఫార్మర్లు కూడా దిమ్మలతో సహా నేలమటమై కింద పడిపోయాయి విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. అదేవిధంగా ఇంటి పైకప్పులు రేకుల కూడా గాలి దుమారానికి లేచి కూతవేటు దూరంలో పడిపోయాయి. కొన్ని రోజులుగా ఎండ వేడి గాలులతో కూడిన ఉష్ణోగ్రతలతో అల్లాడిన జనం ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి తీసుకున్నారు.





# పోనుగోడు గ్రామంలో బిఆర్ఎస్ ప్రచారం

## మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్..

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి ఆదేశానుసారం నల్లగొండ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ మండల పార్టీ ఆధ్వర్యంలో సోమవారం రోజు హుజూర్నగర్ నియోజకవర్గ పరిధిలోని గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని, విస్తృత ప్రచారం నిర్వహించిన బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గుగులోతు కృష్ణ నాయక్. పొనుగోడు గ్రామ శాఖ అధ్యక్షులు చామకూరి అంజి, అధికార ప్రతినిధి రాంసైదులు, నందిపాటి సత్తయ్య , చిలక పిచ్చయ్య, ఏపూరి వినోద్, వీరంరెడ్డి శంబిరెడ్డి సర్వారం పిఎసిఎస్ చైర్మన్, మండల సీనియర్ నాయకులు.. కీతారామారావు, గరిడేపల్లి మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి, బోదా సైదిరెడ్డి, పిడమర్తి అంజి హుజూర్నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బానోతు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచ్, శోభన్ బాబు గడ్డిపల్లి ఎంపీటీసీ, కడప ఇసాక్ ఎంపీటీసీ, మా శెట్టి శ్రీహరి, బొలిశెట్టి సుధీర్ మాజీ సర్పంచ్, మామిడి వెంకటేశ్వర్లు గ్రామ శాఖ అధ్యక్షులు, కీత నాగరాజు, నారాయణ గ్రామ శాఖ అధ్యక్షులు, కేతిరెడ్డి వీరారెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేషన్న గెలుపు కోసం ప్రచారం

## మాజీ జెడ్పిటిసి మొగుల్ల శ్రీనివాస్

**వలిగొండ అక్షిత రిపోర్టర్**



వలిగొండ మండలం గోకారం గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్న గెలుపు కోసం ఉపాధి హామీ కూలీలను కలసి బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను గుర్తు చేస్తూ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ అన్న గారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి మొగుళ్ళ శ్రీనివాస్ గ్రామ శాఖ అధ్యక్షులు కనికరపు రాము బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జమల్పూర్ నర్సోజి బిఆర్ఎస్ జిల్లా నాయకులు నారి మల్లేష్ మాజీ ఉపసర్పంచ్ కందరపు సురేష్ బిఆర్ఎస్ నాయకులు కాశమల శేఖర్బిఆర్ఎస్ యువజన నాయకులు నారి బాలకృష్ణ బిఆర్ఎస్ గ్రామ శాఖ నాయకులు రాసమల రాజు ,బిఆర్ఎస్ నాయకులు నత్తి బాలస్వామి టిఆర్ఎస్ నాయకులు దేశపాక భాస్కర్ టిఆర్ఎస్ నాయకులు దేశపాక శ్రీకాంత్ టిఆర్ఎస్ నాయకులు దేశపాక భాను వెంకటీగల రామలింగంతదితరు బి ఆర్ ఎస్ గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్‌ను పూర్తిచేయాలి

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, అక్షిత ప్రతినిధి:**





ఈవీఎంల కమిషనింగ్ ను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.లోక్ సభ ఎన్నికల పోలింగ్ (మే 13)న జరగనున్న నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్ ల కమిషనింగ్ ప్రక్రియను ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. ఈ సందర్భంగా బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లలో బ్యాలెట్ పేపర్, అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పర్యవేక్షించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా కమిషనింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలని ఎన్నికల అధికారి, కలెక్టర్ సూచించారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ పూర్తిచేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలన్నారు. కమిషనింగ్ కేంద్రంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు.జనగామ నియోజకవర్గానికి చెందిన (278) పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (25 శాతం రిజర్వుతో కలుపుకొని) (1042) బ్యాలెట్ యూనిట్లు, (347) కంట్రోల్ యూనిట్లు, (40 శాతం రిజర్వుతో కలుపుకొని) (389) వీవీ ప్యాట్ లను (32) టెబుల్స్ ద్వారా కమిషనింగ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఆర్వో, ఆర్డీఓ డి. కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, తహసీల్దార్ వెంకన్న, ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్బీనగర్లో కాంగ్రెస్ ముఖ్య నేతలతో సమీక్షా సమావేశం

**ఎల్బీనగర్, అక్షిత ప్రతినిధి**

రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలి అంటే కాంగ్రెస్ కార్యకర్తలు అంతా కష్టపడి పని చేయాలని, దక్షిణాది రాష్ట్రాల నుంచి మిత్రపక్షాలతో కాకుండా సొంతంగానే 60 స్థానాలు గెలుపొందాల్సిన అవసరం ఉందని మల్కాజ్గిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్చార్జి, లోక్ సభ సభ్యురాలు జ్యోతి మణి సెన్నిమలై పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ముఖ్య నేతలు, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ అడ్వైజరి కమిటీ ప్రతినిధులతో జ్యోతి మణి , టీపీసీసీ క్యాంపెయిన్ కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ గారితో కలిసి సమీక్షా సమావేశాన్ని సోమవారం ఎల్బీనగర్ లోని పార్టీ కార్యాలయం నిర్వహించారు. మధు యస్కి గౌడ్ మాట్లాడుతూ... మల్కాజిగిరిలో కాంగ్రెస్ గెలవటం ఎంతో ప్రాధాన్యత తో కూడుకున్నదన్నారు. అందులో ఎల్బీనగర్ నుంచి భారీ మెజార్టీ అందించాల్సిన అవసరం ఉందన్నారు.



# బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి



**మరిపెడ అక్షిత ప్రతినిది:-**

మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. సోమవారము గుండెపూడి కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యములో గ్రామ రామచంద్ర స్వామి వారి గుడిలో బలరాం నాయక్ పేరు మీద పూజలు నిర్వహించి ఇంటియింటికి ప్రచారం చేసి బలరాం నాయాక్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమములో గడ్డం వెంకట్ రెడ్డి, గడ్డం దామోదర రెడ్డి , సూరబోయినా ఉప్పలయ్య, రేఖ శ్రీను, బింగి లింగస్వామి, యూత్ నాయకులు రేఖ నరేష్, బోడపట్ల యాకస్వామి, నాగేంద్ర చారి, బింగి అశోక్ పాల్గొన్నారు.

# ములుగు జిల్లాను రద్దు చేస్తే మరో ఉద్యమం మొదలవుతుంది

## బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భుక్య జంపన్న

**గోవిందరావుపేట,అక్షిత ప్రతినిధి**

ములుగు జిల్లాను రద్దు చేస్తే తెలంగాణ ఉద్యమం వలే మరో ఉద్యమం మొదలవుతుందనిబిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు భుక్య జంపన్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం భుక్య జంపన్న మీడియాతో మాట్లాడుతూ కొద్ది రోజుల నుండి సోషల్ మీడియాతో పాటు కొన్ని పత్రికలలో ములుగు జిల్లాను రద్దు చేస్తారంటూ వచ్చిన వార్తలపై స్థానిక ఎమ్మెల్యే మంత్రి అయిన సీతక్క స్పందించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. అసెంబ్లీ ఎన్నికల అప్పుడు ప్రచారంలో భాగంగా ములుగు వచ్చిన కేసీఆర్ జిల్లాను ప్రభుత్వం ఏర్పడగానే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. బి ఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఓడిపోయిన కూడా ములుగు జిల్లా ప్రజల కోరికపై బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ ములుగు జిల్లాను ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటికే నామమాత్రంగా మెరుగైన సౌకర్యాలు లేకుండా సరైన సకాలంలో ప్రయాణికులకు బస్సులు లేక జిల్లా కేంద్రంలో బస్ డిపో లేక వెనుకబడిపోయింది అదేవిధంగా ఆరోగ్యరీత్యా సరైన సదుపాయాలతో హాస్పిటల్ లేక డాక్టర్స్ లేక ఇప్పటికే



వెనుకబడిపోయిన జిల్లాగా ములుగు జిల్లా తయారైంది. పాలకుల చేతగాని తనం వల్ల అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండిపోయింది. జిల్లాగా ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న తరుణంలో సోషల్ మీడియాలో జిల్లాను రద్దు చేస్తారు అంటూ వస్తున్న వార్తలు ప్రజలను కలవరపెడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జిల్లాలనుకుదింపు యవ్వారంలో ములుగు జిల్లాను రద్దు చేస్తారంటూ సోషల్ మీడియాలో కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతుంది జిల్లాను రద్దు చేసే ఆలోచన ఉంటే ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని జంపన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ప్రజలతో కలసి పెద్ద ఎత్తునఉద్యమం చేస్తా అవసరమైతే జిల్లా కోసం నా ప్రాణాలను సైతం త్యాగం చేస్తానని జంపన్న తెలిపారు.

## కారుగుర్తు కు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించండి

**అక్షిత న్యూస్ మాడుగుపల్లి:**

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నల్గొండ బీఆర్ఎస్ పార్టీ కారుగుర్తు ఎంపీ కంచర్ల కృష్ణారెడ్డి మద్దతుగా మాడుగులపల్లి మండలంలోని సీతయ్య తండా, ఇసుక బావి గూడెం, తోపుచెర్ల గ్రామాల లో ఎన్నికల ప్రచారం లో పాల్గొన్న సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ బలపరిచిన నల్గొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు బ్యాలెట్ నమూనా లో క్రమసంఖ్య 2 పై కారుగుర్తు కు ఓటు వేయాలని కోరారు.

## సుంకిశాలలో గడప గడప ప్రచారం

**వలిగొండ అక్షిత న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సుంకిశాల గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారి సూచన మేరకు చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు గడపగడప ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో జిల్లా నాయకు లు ఈతప రాములు చెరుకు శివయ్య గౌడ్ మాజీ సర్పంచ్ మొగిలిపాక నరసింహ మాజీ సర్పంచ్ పోలేపల్లి స్వామి గ్రామ శాఖ అధ్యక్షుడు వీరస్వామి పోలేపల్లి బాలకృష్ణ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు అశోక్ బొక్క బుచ్చిరెడ్డి రాచమల్ల శంకరయ్య అశోక్ రెడ్డి మహేష్ నరేందర్ పాల్గొన్నారు.

## తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో రఘురాం రెడ్డిని గెలిపించాలని ప్రచారం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసాహాయం రఘురామిరెడ్డి విజయం కాంక్షిస్తూ పాలేరు నియోజకవర్గంలో నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం సదాశివపురం మోటాపురం కొర్లగూడెం రాజేశ్వరపురం అమ్మగూడెం కోనాయిగూడెం కొండపల్లి ఊదల బండ ఎస్సీ కాలనీలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ప్రచారం నిర్వహించారు. రాజ్యాంగాన్ని మారుస్తానన్న మోడీని గద్దె దించండి రిజర్వేషన్లు తొలగిస్తానన్న బిజెపి పార్టీని ఓడించి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి రామ సాయం రఘురామ రెడ్డిని అత్యంత మెజారిటీతో ఓటు వేసి గెలిపించాలని దళిత ప్రజానీకానికి విజ్ఞప్తి చేసిన కొరిపల్లి శ్రీనివాస్.తెలంగాణ రాష్ట్రంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

## ఇంటింటి ప్రచారం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

. మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎం.ఏ నగర్ కాలనీ లో నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి విజయం కోసం ఇంటింటికీ తిరిగి కర పత్రం లను ఓటర్లకు అందజేసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయండి అంటూ ప్రచారం ముమ్మరంగా చేసారు. నీతి, నిజాయితీ కి నిలువుటద్దం, నిస్వార్థ ప్రజా సేవకుడు, నిత్యం ప్రజలకి అందుబాటు లో ఉండి ప్రజా సమస్యలకి పరిష్కారం చూపే చొరవ ఉన్న వ్యక్తి రంజిత్ రెడ్డి కి ఓటు వేసి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని ఓటర్ల ను అభ్యర్థించారు.



# బిజెపిని ఓడించేందుకు సంసిద్ధం కావాలి

### రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**




రైతు సమస్యలు పరిష్కారం చేయని బిజెపి ని ఓడించాలని ఈరోజు రౌండ్ టేబుల్ సమావేశం ఆర్మూర్ పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో జరిగింది. ఈ సమావేశానికి రైతు సంఘం జిల్లా కార్యదర్శి పల్లపు వెంకటేష్ అధ్యక్షత వహించగా రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కంజర భూమయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది వెంకట్ రాములు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ కరుణ చేయడానికి దేశంలో మూడు నల్ల చట్టాలను తీసుకొచ్చి రైతాంగమంతా పెద్ద ఎత్తున 13 నెలల పాటు ఆందోళన నిర్వహించి 750 మంది అమరులై తమ ప్రాణాలను త్యాగం చేసినప్పటికీ మోడీకి కనికరం లేకుండా పోయి ఆ పోరాటాన్ని రైతులు ఆపకుండా చట్టాలు వెనక్కి తీసుకునే వరకు కొనసాగిస్తామని హెచ్చరించడంతో మోడీ సర్కారు వెనక్కి తగ్గి నల్ల చట్టాలను రద్దు చేస్తున్నామని చెప్పి దొంగ చాటున అమలు చేస్తుందని అన్నారు ఇచ్చిన హామీలను స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయకుండా ఎంఎస్పి మద్దతు గ్యారెంటీ చట్టాన్ని తీసుకురాకుండా రైతులను మోసం చేసిందని అన్నారు నిజాంబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ గత ఎన్నికల్లో రైతులకు వంద రోజుల్లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తానని బాండ్ పేపర్ రాసిచ్చి రైతులను మోసం చేశారని ఇప్పటివరకు పసుపు బోర్డు ఎక్కడ ఏమిటి విధివిధానాలు ఏమి ప్రకటించకుండా రైతులను మోసం చేశారని అన్నారు పైగా మతం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెట్టి మరోసారి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వ్యవసాయాన్ని కాపాడుకోవడానికి భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి లౌకిక తత్వాన్ని కాపాడుకోవడానికి ఇండియా కూటమి తరఫున కాంగ్రెస్ అభ్యర్థి టీ జీవన్ రెడ్డిని గెలిపించాలని వక్తలు నిజాంబాద్ పార్లమెంటు ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి దేశెట్టి సాయి రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజేశ్వర్, తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు భూమన్న, విడగొట్టి సాయిలు, గణేష్, గంగారాం, వ్యవసా కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల గోవర్ధన్, ఐఎఫ్టియు నాయకులు దాసు, సూర్య ,శివాజీ, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి వీడి హస్తం గూటికి





**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్, పట్టణం లోని కోటర్మూర్ దేవాంగ సంఘం సభ్యులు బిజెపి పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి దేవంగాసంఘం అధ్యక్షులు వేల్పూర్ రాకేష్,దేవంగా సంఘం ఉప అధ్యక్షులు గడ్డి కార్తిక్,అకౌంటెంట్ పిట్టల హరి,గైని చిన్న గంగధర్,పసుపుల రమణ, గడ్డి రాహుల్,దొంద నాగ రాములు,తొగర్ల రవి(ట్రైలర్) కాంగ్రెస్ పార్టీలోకి ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో ఆర్మూర్ పట్టణ కౌన్సిలర్ మురళి, దేరా మోహన్ ,మామిడిపల్లి మాజీ సర్పంచ్ మారుతి రెడ్డి,గుపాల భుపెందర్,చిట్టి రెడ్డి ,శ్యామ్ పాల్గొన్నారు.

# రఘువీర్ రెడ్డికి మాదిగల మద్దతు

**నిడమనూరు, అక్షిత న్యూస్ :**

నిడమనూరు పట్టణ కేంద్రంలో మేడి పాపయ్య మాదిగ ఆదేశాల ప్రకారం నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డికి మాదిగల మద్దతు తెలియజేస్తున్నామని వర్కింగ్ ప్రెసిడెంట్ చింత బాబు మాదిగ, జిల్లా అధ్యక్షులు రామాంజి సైదులు మాదిగలు అన్నారు. మేడి పాపయ్య మాదిగ నాయకత్వంలో ఈనెల 13వ తారీఖున జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నామని తెలియజేశారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డికి మాదిగలు ఓట్లేసి మెజార్టీతో గెలిపించాలని పిలుపునివ్వడం జరిగింది. నల్గొండ పార్లమెంటు ఏడు నియోజకవర్గాలలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ మండల గ్రామ నాయకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. బిజెపి టీఆర్ఎస్ దగా పార్టీలను మాదిగలు ఓడించాలని మాదిగలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని పేర్కొనడం జరిగింది. ఈ రెండు పార్టీలను నమ్మే పరిస్థితిలో మాదిగలు లేరని ఏబిసిడి వర్గీకరణ చేస్తానని బిజెపి మాట తప్పిందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నూకపంగు కాశయ్యమాదిగ. సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పల్లెటి లక్ష్మణ్ మాదిగ, బొల్లంపల్లి వెంకటయ్య, కురిపాటి శ్రీను, తరి వెంకన్న, పెద్ద మారయ్య, ఉప్పరి కొండలు, కురిపాటి సాగర్, కొండల్, మధు, తరి గురవయ్య, తదితరులు పాల్గొన్నారు.

